ప్రజాశక్తి
మంగళవారం 28 నవంబర్ 2023
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

మత్స్యకారుల్లో పైపులైన్ అలజడి

- వెంకట నగరంలో కాకినాడ సెజ్ వ్యర్థాలు
- కొద్దిపాటి వేటా ఉండదని ఆందోళన

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి, పాయకరావుపేట విలేకరి

ఇప్పటికే సముద్రంలో డెక్కన్ కంపెనీ విడిచిపెడుతున్న వ్యర్థ రసాయనాలతో చేపల వేట సరిగాలేక తమ జీవితాలు దెబ్బతిన్నాయని అక్కడి మత్స్యకారులు బాధపడుతున్నారు. వేట సాగక, ఉద్యోగార్హత కలిగిన యువతకు పరిశ్రమలో ఉపాధి లభించక నానా అవస్థలు పడుతున్నారు. ఇంటికొక ఉద్యోగమిస్తామంటే ఆశపడి వూరుకున్న మత్స్యకారులిప్పుడు కంపెనీ ఏర్పాటుకు ఎందుకు అంగీకరించామా ? అని పశ్చాత్తాప పడుతున్నారు. ఈ బాధ అలముకున్న మత్స్యకారులకు మరొక పెద్ద సమస్య వచ్చి పడ్డంతో వారంతా తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కాకినాడ సెజ్‌లోని పరిశ్రమల వ్యర్థాలు అనకాపల్లి జిల్లాలోని పాయకరావుపేట మండలం, వెంకటనగరం సముద్ర తీరంలో విడిచిపెట్టేందుకు పైపులైన్ నిర్మాణ పనులు చేపడతారన్న వార్త వారిని నిద్రపట్టనీయడంలేదు.

పైపులైన్ పనులకు సముద్రంవైపు వేసిన మట్టిరోడ్డు

కొద్ది రోజుల క్రితం పైపులైన్ నిర్మాణ పనుల్లో భాగంగా తారురోడ్డు నుంచి వెంకటనగరం తీరానికి వేస్తున్న మట్టిరోడ్డు పనులను వెంకటనగరం, రాజానగరం మత్స్యకారులు అడ్డుకున్నారు. కాకినాడ సెజ్‌కు అతి సమీపంలోని సముద్ర తీరంలో వ్యర్థాలు విడిచిపెట్టకుండా దాదాపు 30 కిలోమీటర్ల దూరంలోని వెంకటనగరం తీరంలో విడిచిపెట్టేందుకు మిగతా 2లో..

పైపులైన్ వేస్తే మత్స్యకారులకు బతుకుండదు

డెక్కన్ కంపెనీ వచ్చాక మత్స్య సంపద తగ్గిపోయి, వేటకు వెళ్లినోడికి చాలా ఇబ్బంది జరుగుతోంది. ఇంతకు ముందు బోటు వెళ్తే పది, ఇరవై వేలు చేప దొరికేది. ఇప్పుడు రెండు వేలు దొరకొచ్చు, మూడువేలు దొరకొచ్చు, పూర్తిగా లేకపోవచ్చు. ఆయిల్ డబ్బులు కూడా రావడం లేదు. ఇక్కడ వేటలేక వలసెల్లిపోతున్నారు. పైపులైన్ వెంకటనగరం వద్ద వేస్తే మత్స్యకారులెవరూ బాగుపడరు.

ఎ.సత్యనారాయణ, వెంకటనగరం, మత్స్యకారుడు

విన్యాసాలకు సాగర తీరం సిద్ధం

- డిసెంబర్ 4 నేవీ డేకు పటిష్ట ఏర్పాట్లు
- నేటి నుంచి ఆపరేషనల్ డెమానుస్ట్రేషన్స్

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ సాగర తీరం నావికాదళ విన్యాసాలతో కూడిన వినోదాల విందుకు సిద్ధమౌతోంది. తూర్పు నౌకాదళం ఆధ్వర్యాన ఏటా డిసెంబరు 4న నిర్వహించే 'భారత నౌకాదళ దినోత్సవం'ను ఈ ఏటా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. అందులో భాగంగా మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి నేవీ డెమోలు ప్రారంభం కానున్నాయి. ప్రతిరోజూ సాయంత్రం సాగర తీరం నావికాదళాల సాహస విన్యాసాలతో వీనుల విందు కానుంది.

దేశంలోని వెస్టర్న్, ఈస్టర్న్, సదరన్ నావికాదళాల ఆధ్వర్యాన పలు సాహస కార్యక్రమాలు 'ఆపరేషనల్ డెమో'గా విశాఖ సాగరతీరంలో జరపడం ఆనవాయితీగా వస్తోంది. దీంట్లో భాగంగా నేవీ శక్తి సామర్థ్యాలను ప్రజలకు తెలియజేస్తారు. నౌకలు, సబ్‌మెరైన్‌లు, యుద్ధ విమానాలు, హెలీకాప్టర్లు, ప్రత్యేక బలగాలు తూర్పు, పశ్చిమ, దక్షిణ నావల్ కమాండ్స్ నుంచి వస్తాయి. యద్ధ సమయంలో ఎలాగైతే సైనిక దళాల ఎత్తులు, పైఎత్తులు, వ్యూహ ప్రతివ్యూహాలు ఉంటాయో, బలగాల మోహరింపు ఏ విధంగా ఉంటుందో ఈ ఆపరేషన్స్ అన్నీ ఇక్కడ ప్రదర్శిస్తారు. డిసెంబరు 4వ తేదీ వరకూ ప్రతి రోజూ సాయంత్రం పలు రకాల నేవీ విన్యాసాలు జరుగనున్నాయి. వాస్తవానికి సాగర తీరానికి సాయం వేళలో మామూలుగానే జనాలు పెద్ద సంఖ్యలో సేద తీరేందుకు విచ్చేస్తుంటారు. నేవీ విన్యాసాలంటే ఇక చెప్పనవసరం లేదు. మరింత పోటెత్తనున్నారు.

'ఆపరేషన్ ట్రైడెంట్' పాక్‌పై ముప్పేట దాడికి గుర్తుగా...

నేవీ డే పూర్వ చరిత్రను ఒకసారి అవలోకనం చేసుకుంటే... 1971 ఇండియా పాకిస్తాన్ యుద్ధం సందర్భంగా డిసెంబరు 4న మన పశ్చిమ నావికాదళం పాకిస్థాన్ దక్షిణ తీర ప్రాంతంలోని ముఖ్యమైన కరాచి నౌక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని 'ఆపరేషన్ ట్రైడెంట్' చేపట్టింది. అక్కడ సాధించిన అద్భుత విజయానికి చిహ్నంగా మనం ప్రతి ఏటా డిసెంబర్ 4న నావికా దినోత్సవాన్ని జరుపుకుంటాం.

విశాఖ ఐఐఎంకు పిఆర్ఎస్ఐ అవార్డు

వార్త 2లో..

విశాఖలో ముగిసిన థియేటర్ ఫెస్ట్

వార్త 2లో..

షార్ట్ సర్క్యూటే కారణమా?

వార్త 3లో..

ఓటరు జాబితాలను పరిశీలిస్తున్న శ్యామలరావు

పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శక విధానాలు అవలంబించాలని, ఎన్నికల కమిషన్ నిబంధనలు తుచ తప్పకుండా పాటించాలని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, విశాఖ జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు (రోల్ అబ్జెర్వర్) జె.శ్యామలరావు ఆదేశించారు. ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనలో భాగంగా విమానంలో సోమవారం ఉదయం ఆయన విశాఖపట్నం చేరుకున్నారు. ఈ సందర్భంగా గాజువాక, పశ్చిమ, ఉత్తర అసెంబ్లీ నియోజవర్గాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జాబితాలను, సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. మార్పులు చేర్పులు, తొలగింపులు, నోటీసుల జారీ తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఓటర్లు, పోలింగ్ కేంద్రాల నిష్పత్తి, మిగతా 2లో..

ఉత్తరాంధ్ర పట్ల / వైసిపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఏదీ ?

- విభజన హామీలను కేంద్రం నెరవేర్చకున్నా ప్రశ్నించరేం
- స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ పట్టకపోవడం దారుణం
- ఐటి రంగాన్ని బలహీనపరిచే చర్యలను విడనాడాలి
- సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఉత్తరాంధ్ర ప్రజల పట్ల వైసిపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి కరువైందని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు విమర్శించారు. మద్దిలపాలెంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ బి.గంగారావుతో కలిసి సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్తరాంధ్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణకు రాష్ట్ర వైసిపి ప్రభుత్వం విశాఖలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటుకు జిఒను విడుదల చేసిందని, శాసనసభ ఎన్నికలు సమీపించిన తరుణంలో ఆఘమేఘాల మీద అందుకు కార్యాచరణ చేపడుతోందని తెలిపారు. జగన్ అధికారం చేపట్టి నాలుగున్నర సంవత్సరాలు అయినా ఇంతవరకూ ఉత్తరాంధ్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి గుర్తుకురాలేదా ? ఎన్నికలు వస్తేనే గుర్తుకు వస్తుందా ? అని ప్రశ్నించారు. వాస్తవానికి ఉత్తరాంధ్ర ప్రజలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని తెలిపారు.

మాట్లాడుతున్న జగ్గునాయుడు, పక్కన గంగారావు

రాష్ట్ర విభజన హామీలేవీ నెరవేరలేదన్నారు. వాటిని కేంద్ర బిజెపి ప్రభుత్వం తుంగలో తొక్కిందని మండిపడ్డారు. ఎపికి ప్రత్యేక హోదా, వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమలకు ప్రత్యేక ప్యాకేజీ, విశాఖ కేంద్రంగా ప్రత్యేక రైల్వే జోన్, పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా చేపట్టి సకాలంలో పూర్తిచేయడం, గిరిజన యూనివర్శిటీ ఏర్పాటు వంటి విభజన చట్ట హామీలను కేంద్రం అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలకు తీవ్రద్రోహం చేస్తోందని తెలిపారు. అధికారం ఇవ్వండి.. కేంద్రంతో పోరాడి హామీల అమలు సాధిస్తానని హామీ ఇచ్చిన వైసిపి ప్రభుత్వం నేడు కేంద్రంతో పోరాటం చేయలేదు సరికదా తన రాజకీయ మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

మత్స్యకారుల్లో పైపులైన్ అలజడి

పైపులైన్ నిర్మాణం చేపట్టడంపై మత్స్యకారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. తమ జీవనోపాధిని దెబ్బతీసే పైపులైన్ వేయొద్దని కోరుతున్నారు. మొండిగా పైపులైన్ నిర్మాణ పనులు చేపడితే పోరాడి అడ్డుకుంటామని వారంతా ముక్తకంఠంతో చెబుతున్నారు.

కష్టాలు తీర్చినోళ్లులేరు

చిన్నతనం నుంచి చేపల వేటచేసుకొని బతుకుతున్నాం. కిలోమీటరున్నర లోపు వచ్చే సేప డెక్కన్ కంపెనీ వచ్చాక ఐదారు కిలోమీటర్లు వెళ్తేగానీ పడ్డంలేదు. పతి ఒక్కరమూ ఏదో జబ్బుతో బాధపడుతున్నాం. ఎక్కడో (కాకినాడ సెజ్ దగ్గర) భూమి తీసుకొని 30 కిలోమీటర్లు పైపులైన్ ఏసుకొచ్చి, ఇక్కడ ప్రజలందరినీ ఎర్రోళ్ల సేసెస్తున్నారు. మమ్ముల్ని నానా ఇబ్బందులు పెట్టడానికి తప్ప మా గురించి పట్టించుకున్నోడు లేడు. మా పిల్లలను పెంచుకోలేక, ఎక్కడకో పంపించేసి ఆత్మహత్య చేసుకొనే పరిస్థితి వత్తాదండి.

పి.ముసలయ్య, మత్స్యకారుడు

పిల్లలకు ఉద్యోగాలివ్వడంలేదు

డెక్కన్ ఫ్యాక్టరీ వచ్చినప్పుడు పిల్లలకు జీతాలిస్తామని చెప్పారు. తరువాత పిల్లలకు ఉద్యోగాలివ్వడంలేదు. సదువుకున్నవాళ్లకు పనులివ్వడంలేదు.

నల్లబ్బాయి, వెంకటనగరం

పైపులైన్‌ను అడ్డుకుంటాం

గతంలో తెలీక డెక్కన్ ఫ్యాక్టరీకి ఒప్పుకున్నాం. అప్పటి నుంచి సముద్రంలో జీవనాధారం పోయింది. ఇప్పుడు కాకినాడ ఏరియాలోని ప్రయివేటు కంపెనీలు అక్కడున్న సముద్రం వదిలేసి వెంకటనగరం వద్ద పైపులైన్ వేస్తే మా రెండు గ్రామాలోళ్లు బతుకులు పోతాయి. డెక్కన్ కంపెనీ వల్లే క్యాన్సర్, నడుము, మోకాళ్ల సలుపులతో సాలాసాలా ఇబ్బందులు పడుతున్నాం. మా బతుకులు బాగోవాలంటే ఇక్కడ పైపులైన్ ఎయ్యకూడదు. యాచరీలు, ఫ్యాక్టరీలు కట్టుకున్నసోట వున్న సముద్రంలో పైపులైన్ కట్టుకోండి. మా దగ్గరికెందుకు... మా బతుకులు తీయడానికా? ఎన్ని ఇబ్బందులు పెట్టి, ఏమి సేసినా మామ్మాత్రం పైపులైన్ ఎయ్యనియ్యము.

ఎస్.హనుమంతరావు, వెంకటనగరం

నిర్మాణ అనుమతులు రద్దు చేయాలి

కాకినాడ ప్రాంతంలోని బల్క్ డ్రగ్ కంపెనీల వ్యర్థ రసాయనాలను అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం వెంకటనగరం రేవు దగ్గర విడిచిపెట్టడానికి పైపులైన్ వేయడం అన్యాయం. దీనివల్ల మత్స్యకారుల జీవనోపాధి దెబ్బతింటుంది. డెక్కన్, హెటిరో కంపెనీలు సముద్రంలో విడిచిపెడుతున్న వ్యర్థాలతో వారి జీవనోపాధి ఇప్పటికే దెబ్బతింది. పైపులైన్ అనుమతులు రద్దుచేయాలి.

ఎం.అప్పలరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు

వైసిపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఏదీ ?

ప్రయోజనాల కోసం మోడీ సర్కారు ముందు సాగిలపడుతోందన్నారు.

అశేష త్యాగాలతో సాధించుకున్న వైజాగ్ స్టీల్‌ప్లాంటును, విశాఖ, ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలకంగా వున్న ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందన్నారు. ఈ విషయమై జగన్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కేంద్రంపై పోరాటం చేయడం లేదన్నారు. అదానీ తదితర కార్పొరేట్ల ప్రయోజనాల కోసం సంస్కరణలు పేరుతో విద్యుత్ రంగాన్ని ప్రయివేటీకరిస్తుండటం దారుణమన్నారు. రైతుల వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగింపు, విద్యుత్ ఛార్జీలు పెంపు, స్మార్ట్‌మీటర్లు బిగింపు వంటి నష్టదాయక విధానాలను మోడీ ప్రభుత్వం చేపడితే వాటిని ఎదిరించి రైతుల, ప్రజల ప్రయోజనాలను కాపాడాల్సిందిపోయి వీటిని అన్ని రాష్ట్రాలకన్నా ముందుగా మన రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అమలు చేసి ప్రజల నడ్డి విరుస్తోందని మండిపడ్డారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో జగన్ ప్రభుత్వం పారిశ్రామిక సమ్మిట్లు నిర్వహించిందని, పెద్ద ఎత్తున ఎంఒయులు జరిగాయని జగ్గనాయుడు ఉటంకించారు. నూతన పరిశ్రమలు వస్తున్నాయని, .విశాఖను ఐటి హబ్ చేస్తామని, నాలుగు లక్షల మందికి కొత్త ఉద్యోగాలొస్తాయని ముఖ్యమంత్రి, పరిశ్రమల శాఖ మంత్రి ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. అందుకు విరుద్ధంగా నేడు ప్రభుత్వ చర్యలున్నాయని తెలిపారు. ఐటి సెజ్, మిలీనియం టవర్స్‌లో దాదాపు 15 ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందన్నారు. ఐటి సెజ్ కోసం భూములు కేటాయించి, అభివృద్ధి చేసింది ఐటి సంస్థల కోసమా ? ప్రభుత్వ కార్యాలయాల కోసమా ? ప్రభుత్వం ఆ భవనాలను, భూములను ఆక్రమించుకుంటే ఐటి సంస్థలు ఎలా ముందుకు వస్తాయి ? ఎక్కడ తమ సంస్థలు ఏర్పాటుచేస్తాయి ? ఉద్యోగాలు ఎలా పెరుగుతాయి ? అని ప్రశ్నించారు. ఐటి రంగాన్ని, యువత ఉపాధిని బలహీనపరిచే చర్యలను విడనాడాలన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి పట్ల వైసిపి ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి వున్నా కేంద్రంతో పోరాడి ఎపి పునర్విభజన చట్ట హామీలను అమలు చేయించాలన్నారు. వాల్తేర్ రైల్వే డివిజన్‌ను కాపాడాలని, స్టీల్‌ప్లాంటు అమ్మకం ఆపించాలని డిమాండ్ చేశారు. ప్రజలపై పన్నులు, విద్యుత్ ఛార్జీల భారాలను రద్దు చేయాలన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. పరిశ్రమల్లో స్థానికులకు 75 శాతం ఉపాధి కల్పించాలన్నారు. మూతపడిన పరిశ్రమలను తెరిపించాలని కోరారు.

పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ

(మొదటి పేజీ తరువాయి..) కొత్త ఓటర్ల చేరికలపై ఆరా తీశారు.

గాజువాక నియోజకవర్గ పరిధి అక్కిరెడ్డిపాలెంలో జెడ్‌పి హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ముందుగా తనిఖీ చేశారు. 154 నుంచి 162 వరకు గల పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పొరపాట్లు జరగడానికి వీలులేదని, జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. అనంతరం పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని మల్కాపురం సౌత్ రైల్వే ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని, ఉత్తర నియోజకవర్గ పరిధిలోని సీతమ్మధార పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఓటర్ల తొలగింపు విషయంలో జాగురూకత వహించాలని, డూప్లికేట్ ఓట్లను తొలగించే క్రమంలో నోటీసులు జారీ చేయాలని, సదరు ఓటరు అంగీకారం తీసుకున్న తర్వాత మాత్రమే చర్యలు తీసుకోవాలని చెప్పారు. నోటీసులు జారీ చేసి సంబంధిత రశీదును భద్రంగా ఉంచాలని, రికార్డులను పక్కాగా నిర్వహించాలని సూచించారు. పర్యటనలో ఆయన వెంట ఆర్‌డిఒ హుస్సేన్ సాహెబ్, ప్రత్యేక ఉప కలెక్టర్లు లక్ష్మారెడ్డి, అఖిల, తహశీల్దార్లు ఆనంద్ కుమార్, కె.జయ, శ్రీవల్లి, ఇతర రెవెన్యూ అధికారులు ఉన్నారు.

వ్యాధిగ్రస్తులకు ఎమ్మెల్యే వాసుపల్లి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : దక్షిణ నియోజకవర్గ పరిధిలో ప్రమాదం బారిన పడి గాయపడిన వ్యక్తికి, అలాగే వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న వారికి ఎమ్మెల్యే గణేష్ కుమార్ రూ.50 వేలు ఆర్థిక సాయాన్ని సోమవారం బాధితుల ఇళ్లకు వెళ్లి అందించారు. వారి కుటుంబీకులను ఓదార్చారు. కొత్త రోడ్డు వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడి కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న బెహరా మున్నాకు రూ.20 వేలు, 30వ వార్డు ఏనుగుల వీధికి చెందిన దెండిసి రాజీవ్ గాంధీ (32) మరణించడంతో పెద్దకర్మ కోసం రూ.5 వేలును అతని కుటుంబానికి అందజేశారు.

34వ వార్డు మనోరమ థియేటర్ ప్రాంతానికి చెందిన పంక జయకుమార్ శర్మ, సూరాడ లక్ష్మి, 31వ వార్డు కృష్ణ గార్డెన్స్‌కు చెందిన నరం వెంకటరమణ, గొల్లల పాలెంకు చెందిన పెనుమత్స లావణ్య, భాను స్ట్రీట్‌కి చెందిన దాసరి నీలవేణి వివిధ వ్యాధుల బారిన పడి, ఇళ్ల వద్దనే ఉండడంతో వారిని పరామర్శించి ఒక్కొక్కరికీ రూ.5 వేలు చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట ఆయా వార్డుల వైసిపి కార్పొరేటర్లు, నాయకులు, గృహ సారథులు ఉన్నారు.

10న అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల మహాసభ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర మహాసభ డిసెంబర్ 10న విజయవాడ గాంధీనగర్‌లోని జింఖానా గ్రౌండ్‌లో జరగనున్నట్లు కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఎపి జెఎసి అమరావతి అనుబంధం) రాష్ట్ర అధ్యక్షులు కె.సుమన్ తెలిపారు. జివిఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆ మేరకు వివరాలు వెల్లడించారు. మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు అప్పలనాయుడు, అప్పలరాజు, వామనరావు పాల్గొన్నారు. ఉద్యోగుల సమస్యలపై భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామన్నారు

స్కూల్ బ్యాగుల పంపిణీ

కలెక్టరేట్ : బీచ్ రోడ్డులోని 38వ వార్డులో ఉన్న బాల వికాస్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రిడ్జి స్కూల్ విద్యార్థులు 40 మందికి కన్సర్న్ ట్రస్ట్ ఇండియా ఛైర్మన్ డాక్టర్ పి.కె.జోషి నిధులతో స్కూల్ బ్యాగులు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి నరవ ప్రకాశరావు, డాక్టర్ పి.కె.జోషి, లక్ష్మి, దీప్తి, రమణి కుమారి, డాక్టర్ బాబ్జీ పాల్గొన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

65వ వార్డులో భూ ఆక్రమణలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : గాజువాక ప్రాంతంలోని 65వ వార్డు పరిధి సర్వే నెంబరు 86, భానోజీ తోట - డిఫెన్స్ కాలనీ ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూముల కబ్జాపై చర్యలు తీసుకోవాలని ఆ వార్డు టిడిపి అధ్యక్షులు రట్టి వాసు డిమాండ్ చేశారు. విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

పాస్‌పోర్ట్ పోయినది

నా పేరు పుర్రే వెంకటరమణ S/o పుర్రే కొండలరావు తేది.20-11-2023న కొత్త నక్కవానిపాలెం నుండి గాజువాక వెళ్తుండగా మార్గమధ్యలో నా పాస్‌పోర్ట్ పడిపోయినది. నా పాస్‌పోర్ట్ నెం.**K3761962** ఎవరికైన దొరికిన యెడల క్రింది ఫోన్ నెంబరుకు తెలియజేయగలరు.

సెల్ : 9030807987 8555017222

ప్రకటన (సమను)

మహారాజశ్రీ భీమునిపట్నం ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No. 130 / 2022

బిట్వీన్:

వత్సవాయి శీతారామరాజు . . . వాది

మరియు:

పెద్దాడ నేస్తాలరావు . . . ప్రతివాది

టు: పెద్దాడ నేస్తాలరావు, తండ్రి పైడయ్య హిందూ, వయస్సు 53 సం॥ డో.నెం. 20-30-31రు, చినకోరాడ గ్రామం, గంట్యాడ మండలం, విశాఖపట్నం జిల్లా.

పై వాది నీపై పైన పేర్కొన్న కోర్టులో O.S.130/22 నెంబరు గల దావాను దాఖలు చేసినందున శ్రీకోర్టు వారు పలుసార్లు నీకు సమన్లు కోర్టు ద్వారా, పోస్టల్ ద్వారా పంపించగా నీవు సదరు విషయం గుర్తెరిగి కూడా తప్పించు కొనుచున్నందున Substituted Service ద్వారా పేపరు ప్రకటనకు అనుమతిస్తూ **వాయిదా తే:14-12-2023 దీకి** వేసియున్నారు.

కావున ఆరోజు **ఉదయం గం. 10-30 గంటలకు** కోర్టు వారి యెదుట హాజరవ్వవలెను. లేనిచో మీ పరోక్షంలో కోర్టు వారు తీర్పు వెలువరించెదరని తెలియజేయడమైనది.

(కోర్టు వారి అనుమతితో)

P.SUNDER SINGH
M.CH.PATRUDU
K.VASANTHA Advocates,
Bheemunipatnam,
Visakhapatnam.
Ph: 8074078562, 9440334392

భీమునిపట్నం
తే: 27-11-23

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM
E.P.No. 26/2020 in Dispute No. 423/2015

Between:
M/s. Margadarsi Chit Fund Private Limited. Seethammapeta Branch Visakhapatnam **...Decree Holder**
And:
Mr. K.Bhaskara Rao and 5 others **...Judgment Debtors**

PROCLAMATION OF SALE

Notice is hereby given that by an order of the Court named above, the property of 5th Jdr (i.e. **Pentapalli Dhana Lakshmi, W/o. Chandra Sekhar**) mentioned in the schedule hereunder has been ordered to be sold by public auction in satisfaction of the claim of the decree holder mentioned in the above E.P. for sum of Rs. 11,15,253/- (excluding publication charges and battas) up to the date of sale in the aforesaid dispute against the judgement debtor mentioned above.

Public are hereby informed that the sale will be by public auction and the same will be held between **10-30 A.M. to 05-00 PM on 14-12-2023** at public court i.e., PRINICIPAL JUNIOR CIVIL JUDGE'S COURT, BHEEMUNI PATNAM. At the sale the public are generally invited to bid, either personally or by duly authorised agent subject to terms and conditions to sale which may be had from the counsel for the decree holder whose address particulars are furnished hereunder.

SCHEDULE OF PROPERTY

The Immovable Property of Jdr 5: Visakhapatnam District, Madhurawada Sub Registry, Patta No. 585, Covered by Survey No. 4/3, built in 1418 Sft. (Including Common area) and 80 Sft. Car Parking vide Document No. 6385/ 2015, Flat No. 402, 3rd Floor in J.J. Mansion Apartment, Madhurawada Village, Visakhapatnam within the limits of Greater Visakhapatnam Municipal Corporation and bounded as follows:

East : Open to Sky
South : Open to SKY
West : Common Corridore
North : Common Corridore
DHR's Value : Rs. 30,00,000/-
FA's Value : Rs. 50,00,000/-
JDR's Value : Not known as the Jdr did not furnish the same.

P.MURALI GOPAL
Advocate, Visakhapatnam-530016.
Cell: 98483 20248

Bheemunipatnam
Dt. 15-09-2023

విశాఖ ఐఐఎంకు పిఆర్‌ఎస్ఐ అవార్డు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ ఐఐఎం క్యాంపస్‌కు పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పిఆర్ఎస్ఐ) అవార్డు దక్కింది. ఢిల్లీలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన ఇంటర్నేషనల్ పబ్లిక్ రిలేషన్స్ ఫెస్టివల్ 2023లో ఐఐఎం వైజాగ్ ప్రతినిధి ఎంఎస్.సుబ్రహ్మణ్యం ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఐఐఎం వైజాగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఐఐఎం చేస్తున్న కృషిని వివరించారు.

ముగిసిన థియేటర్ ఫెస్ట్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : మూడు రోజులుగా సిరిపురంలోని వియం ఆర్‌డిఏ చిల్డ్రన్స్ ఏరినాలో నిర్వహిస్తున్న లిట్ లాంటర్న్ ఫర్ కల్చర్, లిటరేచర్ వెల్ఫేర్ సొసైటీ వైజాగ్ జూనియర్ థియేటర్ ఫెస్ట్ రెండో ఎడిషన్ సోమవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, వియంఆర్‌డిఏ సంయుక్త కార్యదర్శి రవీంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్ మాట్లాడుతూ విశాఖ నగరానికి థియేటర్ ఫెస్ట్ లాంటి అద్భుతమైన కార్యక్రమాన్ని తీసుకొచ్చిన ఎల్‌బిటి లాంటర్న్ సొసైటీని అభినందించారు. జివిఎంసి పాఠశాలల్లోని డిజిటల్ తరగతి గదుల్లో ఇలాంటి నాటకాలను ప్రదర్శించాలని, తద్వారా విద్యార్థులు మరిన్ని అనుభవాలు పొందుతారని తెలిపారు. లిట్ లాంటర్న్ సొసైటీ డైరెక్టర్లు సోనాల్ సర్దా, ప్రియా ఉప్పలపాటి, సంధ్యా గోడేలను కంకటాల మల్లిక్ సత్కరించారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT : BHEEMUNIPATNAM
E.P.No. 25/2021 in Dispute No. 237 / 2013

Between:
M/s. Margadarsi Chit Fund (P) Ltd., Rep. by its Branch Manager, Dabagardens, Visakhapatnam . . . Decree Holder
And:
Y.Eswara Rao and others . . . Judgement Debtors

PROCLAMATION OF SALE

Notice is hereby given that by on order of the court named above, the property of 6th Judgment debtor by name Utti Venkata Durga Bhavani,D/o. Sri. Chiranjeevi Rao, in the schedule hereunder has been ordered to be sold by public auction in satisfaction of the claim of the decree holder mentioned in the above execution petition for a sum or Rs.25,73,675/- (excluding publication charges and battas) up to date of sale in the aforesaid dispute against the 6th judgment debtor mentioned above.

Public are hereby informed that the sale will be held between **10-30 AM to 5 PM on 20-12-2023** at public court i.e., Honourable Prinicipal Junior Civil Judge, Bheemunipatnam.

At the sale the public are generally intend to bid either personally or by duly authorized agent subject to terms and conditions to sale which may be had from the counsel for the Decree Holder whose address particulars are furnished herewith.

SCHEDULE PROPERTY

All that site measuring an extent of 27 square yards being an undivided and unspecified share out of total extent of 867 square yards together with residential flat no. 204, with a plinth area of 980 sft (including common areas and balconies) in the first floor of "Sai Simhadri Enclave" in plot nos. 32, 33 and 34 approved by VUDA Vide L.P.No. 11/86 of RC No. P-11 situated at Saramasakthi Nagar, Covered by S.No. 81/2 to 5, 8 to 14 & 87/1 and 2 of Chinamushidivada Village, within limits of Greater Visakhapatnam Municipal Corporation are and registration vide Doc No. 2133/2009 dated 14-09-2009 of Sub-Registrar of Pendurthy, Visakha patnam and bounded as follows:

Total Apartment Building Boundaries
East : Plot No.s 27, 28 and 29
West : 40 feet road
South : Plot No. 31
North : Plot No. 35

Boundaries of Residential Flat No. 204
East : Common corridor after that Flat No. 203
South : Lift and Flat No. 206
West : Open Space
North : Flat No. 202

Measurement of Flat No. 204
Extent built about 980 Sft inculding common areas and balconies
Property worth : Rs. 24,50,000/-
Decree Holder Value: Rs.13,00,000/-
Ameen Value : Rs. 22,00,000/-
Value of 6th Judgment Debtor did not furnish the same.

PPS ASSOCIATES
Y.SUJATHA, P.MURALI GOPAL
J.V.PREMA SAI Advocates
D.No. 49-19-20, Lalithanagar, Visakhapatnam-16. **Cell: 9701862649, 9848320248 9848695558**

ఆగిన రామవరం- గండిగుండం రోడ్డు

నాయకులు మధ్య అభిప్రాయ భేదమే కారణమా?

ప్రజాశక్తి-ఆనందపురం : మండలంలోని రామవరం- గండిగుండం రోడ్డు ఏర్పాటుకు ఈ నెల 1వ తేదీన స్థానిక సర్పంచ్ యర్ర పైడిరాజు ఆధ్వర్యాన రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. శిథిలమైన రోడ్డు ఏర్పాటుకు పనులు ప్రారంభమయ్యాయని గ్రామస్తులు ఎంతో ఆనందపడ్డారు. ఈ ఆనందం ఎంతో సేపు నిలబడలేదు. వెల్లంకికి చెందిన కాంట్రాక్టర్ శ్రీను జెసిబితో పనులు ప్రారంభించేసరికి స్థానిక వైసిపి నాయకులు తమ ప్రమేయం లేకుండా సర్పంచ్ ఏ విధంగా రోడ్డు పనులు ప్రారంభిస్తారని ప్రశ్నించారు. ఈ పనులు చేయవద్దని, నిధులు రద్దు చేస్తున్నట్లు కాంట్రాక్టర్‌కు చెప్పారు. దీంతో కాంట్రాక్టర్ శ్రీను జెసిబిని, పనిముట్లును తీసుకొని వెనుదిరిగాడు. స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన సర్పంచ్ ఎర్ర పైడిరాజు రోడ్డు ఏర్పాటుకు కొబ్బరికాయ కొట్టడమే నేరమా అని స్థానికులు చర్చించుకుంటున్నారు. గ్రామాభివృద్ధికి రాజకీయాలు ఏమిటా అని ప్రజలు విమర్శిస్తున్నారు. భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు చొరవతో ఏర్పాటుచేసిన ఈ రోడ్డు అర్ధాంతంగా ఆగిపోవడంతో గ్రామస్తులు అయోమయంలో పడ్డారు. ఇప్పటికైనా అభివృద్ధి విషయంలో రాజకీయాలు విడనాడి పనులు జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

రహదారి పనులకు ఈ నెల 1న సర్పంచ్ కొబ్బరికాయ కొడుతున్న దృశ్యం (ఫైల్ ఫోటో)

కొట్టుకుపోతున్న గ్రావెల్

నిలిచిన బాలికల వసతిగృహం రోడ్డు పనులు

ప్రజాశక్తి- ఆనందపురం :
మండల పరిషత్ నిధులు సుమారు రూ.8 లక్షలతో ఆనందపురం బాలికల వసతిగృహం రోడ్డు పనులను గతంలో ఎంపిపి మజ్జి శారదా ప్రియాంక, వైసిపి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు ప్రారంభించారు. శిథిలమైన రోడ్డుకు ముందుగా గ్రావెల్ వేసి, చదును చేసి అనంతరం కొండ ప్రాంతం నుంచి వచ్చే నీరు పోవడానికి సైడ్ కాలవలు ఏర్పాటు చేసి రోడ్డును నిర్మిస్తామని తెలిపారు. ఎంపిపి, ఎంపిడిఒ లవరాజు రోడ్డు ఏర్పాటుకు చొరవ తీసుకొని పనులు ప్రారంభించడంతో బాలిక వసతి గృహం వార్డెన్, విద్యార్థులు, శ్రమజీవుల కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ రోడ్డు పనులను అక్టోబర్ 28న ప్రారంభించారు. మండల ఎఇ వెంకటేశ్వర్లు ఆధ్వర్యాన కాంట్రాక్టర్ హరికృష్ణ రోడ్డుకు గ్రావెల్ వేసి పనులు ప్రారంభించి చదును చేసి అర్ధాంతంగా వదిలేశారు. తర్వాత కురిసిన వర్షంతో వేసిన గ్రావెల్ కొట్టుకుపోయి అధ్వానంగా తయారవుతోంది. రోడ్డుకు ఆనుకొని ఉన్న కాలనీవాసులు మురుగునీరు పోవడానికి ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడంతో ఇళ్ల మధ్యనే నిలిచిపోతోంది. రోడ్డు వేయకముందు పల్లంగా ఉన్న వైపు నీరు పోయి కొంతవరకు సమస్య లేకుండా ఉండేది. రోడ్డుపై గ్రావెల్ వేయడంతో మురుగనీరు పోవడానికి దారి లేక నిల్వ చేరి దోమలు వృద్ధి చెందుతున్నాయి. అపారిశుధ్యం నెలకొని దోమలు, దుర్వాసనతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పనులు ఎందుకు అర్ధాంతంగా నిలిచిపోయాయో అర్థం కాక కాలనీవాసులు, బాలికల వసతి గృహం విద్యార్థులు అయోమయంలో ఉన్నారు. ఇప్పటికైనా రోడ్డు పనులు చేపట్టి మురుగునీరు పోయే మార్గం కల్పించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

వ్యక్తి అదృశ్యం

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక చిన్న బజారుకు చెందిన పల్లసెట్టి బాలాజీ (40) ఈ నెల 13వ తేదీ నుంచి కనబడలేదని భార్య దమయంతి సోమవారం స్థానిక పోలీసులకు ఫిర్యాదుచేశారు. పోలీసుల కథనం ప్రకారం... బాలాజీ తరచూ మద్యం తాగి ఇంటికి రావడంతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. గొడవ అయ్యాక ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయి తరువాత వస్తుండేవారు. ఎప్పటిలాగానే ఈ నెల 13న మద్యం తాగి ఇంటికి రావడంతో భార్యాభర్తల మధ్య వివాదం చోటుచేసుకుంది. దీంతో బాలాజీ బట్టలు, ఆధార్ కార్డు, బ్యాంక్ బుక్ పట్టుకుని ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయారు. బంధువులు, స్నేహితుల ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో అతని భార్య దమయంతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పుష్కరిణి వద్ద హారతి ఇస్తున్న అర్చకులు

పుష్కరిణిలో గంగా హారతి

ప్రజాశక్తి-సింహాచలం: సింహాచల దేవస్థానం వరాహ పుష్కరిణిలో గంగా హారతి కార్యక్రమాన్ని భక్తుల కోలాహాల మధ్య అర్చకులు అత్యంత వైభవంగా జరిపారు. కొండ దిగువ వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి స్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక పల్లకిలో తిరువీధి నిర్వహించారు. పుష్కరిణి వద్ద ఉంచి ప్రత్యేక పూజల అనంతరం శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి రాక అనంతరం నది హారతి కార్యక్రమాన్ని చేపట్టారు. నదిహారతి వెలిగించే విధంగా భక్తులందరికీ దీప కుందులను, దీపాన్ని దేవస్థానం సిబ్బంది అందజేశారు. దర్శన అనంతరం భక్తులకు స్వామివారి లడ్డు ప్రసాదాన్ని సిబ్బంది అందజేశారు. దేవస్థానం ఈవో సింగాల శ్రీనివాసమూర్తి దంపతులు, ట్రస్ట్ బోర్డు సభ్యులు, దేవస్థానం సిబ్బంది గంగా హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సాంస్కృతిక కళాకారులను ఈవో సన్మానించారు.

నామినీ ఖాతాలోకి బీమా సొమ్ము

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి నాలుగో వార్డు నిడిగట్టు సచివాలయం పరిధి నేరెళ్లవలసకు చెందిన వి.నరసింహరాజు నెల రోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందడంతో ఆయన భార్య మాధవి బ్యాంక్ అకౌంట్‌లోకి బీమా సొమ్ము రూ.4.90 లక్షలు జమ అయ్యాయని కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు తెలిపారు. మృతిచెందినప్పుడు వైఎస్ఆర్ బీమా పథకం కింద తక్షణ సాయంగా రూ.10 వేలు అందించామని చెప్పారు. మిగిలిన బీమా సొమ్ము జమ అయిన పత్రాన్ని ఆమెకు కార్పొరేటర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, కన్వీనర్ జి.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తారు రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి నాలుగో వార్డు పరిధిలో తారురోడ్డు మరమ్మతు పనులను కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వార్డు పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. శివారు ప్రాంతాల్లో కూడా రోడ్డు సదుపాయం కల్పించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ కొండబాబు

స్పందనకు 9 అర్జీలు

ప్రజాశక్తి-వేపగుంట : జోన్-8లో సోమవారం నిర్వహించిన స్పందనకు 9 అర్జీలు వచ్చినట్లు జోనల్ కమిషనర్ ఎం.మల్లయ్య నాయుడు తెలిపారు. ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి 3, టౌన్ ప్లానింగ్‌కు 5, ఎలక్ట్రికల్ విభాగానికి సంబంధించి 1 వినతులు అందినట్లు పేర్కొన్నారు. వెంటనే వీటిని పరిష్కరిస్తామని చెప్పారు.

కుళాయిల ఏర్పాటుకు శంకుస్థాపన

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని ఏనుగులపాలెంలో కుళాయిల ఏర్పాటుకు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సోమవారం శంకుస్థాపన చేశారు. మండలంలోని పాండ్రంగి పంచాయతీ పరిధిలోని సామయ్యవలస, ఇసుకల సామయ్యవలస, మునివానిపాలెం గ్రామాల్లో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ముద్రించిన బ్రోచర్లను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఏనుగులపాలెంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉండటంతో కుళాయిలు ఏర్పాటుకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ విజయ్‌కుమార్, జడ్‌పిటిసి గిరిబాబు, మండల వైసిపి అధ్యక్షులు కె.లక్ష్మణరావు, నాయకులు పల్లి మహేష్, బి.సన్యాసినాయుడు, ఎం.అప్పలనాయుడు, ఈశ్వరరావు, కృష్ణ, రమణ పాల్గొన్నారు.

వైద్యశాలను తనిఖీ చేసిన రిజిస్ట్రార్

ప్రజాశక్తి-విశాఖపట్నం : ఎయు ఇంజినీరింగ్ కళాశాలలోని హెల్త్ సెంటర్‌ను రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్‌స్టీఫెన్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో కొంతమంది సిబ్బంది విధులకు గైర్హాజరవడం గమనించారు. వారి నుంచి వివరణ కోరాలని వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణకు సూచించారు.

షార్ట్ సర్క్యూటే కారణమా?

రూ. 3 కోట్ల నుంచి రూ.4 కోట్లు ఆస్తి నష్టం అంటున్న బాధితులు

ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ముత్తంశెట్టి

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక మెయిన్ రోడ్డు వద్ద ఉన్న జస్వంత్ ఫ్యాషన్స్ రెడీమేడ్ వస్త్ర దుకాణంలో ఆదివారం రాత్రి చెలరేగిన మంటలు సోమవారం ఉదయానికి ఒకింత అదుపులోకి వచ్చాయి. ప్రమాదం జరిగిన కొద్ది సేపు దట్టమైన పొగలు వ్యాపించి క్రమంగా అగ్ని కీలలు దుకాణం మొత్తం చుట్టేశాయి. పక్కనే ఉన్న మరో చిన్న పాటి బట్టల దుకాణానికి అగ్ని కీలలు తాకగా, అది కూడా దగ్ధమైంది.

జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి రేణుకయ్య, సహాయ అధికారి పి.సింహాచలం పర్యవేక్షణలో రాత్రంతా అగ్నిమాపక శకటాల సాయంతో మంటలు అదుపులోకి తీసుకొచ్చారు. 90 మీటర్ల ఎత్తులో 30 అంతస్తుల భవనంలో ఏదైనా ప్రమాదం జరిగితే వినియోగించే స్కై లిఫ్ట్‌ను, మరో ఏడు అగ్నిమాపక శకటాలను ఉపయోగించి మంటలు అదుపుచేశారు. 4,500 లీటర్ల సామర్థ్యం గల చిట్టివలస, సబ్బవరం నుంచి చెరొక ఫైర్ ఇంజన్, అంతే నీటి సామర్థ్యంతో విజయనగరం నుంచి 2, 16 వేల లీటర్ల సామర్థ్యం గల ఫైరింజన్లు విశాఖ నుంచి 2, మర్రిపాలెం నుంచి 9వేల లీటర్ల నీటి సామర్థ్యం గల శకటం 1, ఐఎన్ఎస్ కళింగ నుంచి 1 చొప్పున ఫైర్ ఇంజన్లు వచ్చాయి. 50 మంది వరకు అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు.

భీమిలి సిఐ రమేష్ ఆధ్వర్యాన పోలీసు సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు. మూడంతస్తుల భవనంతో కూడిన వస్త్ర దుకాణంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంతో ఏర్పడిన మంటలను అదుపు చేసేందుకు అగ్నిమాపక అధికారులు, సిబ్బంది ఎంతో శ్రమ పడ్డారు. సంఘటనా స్థలానికి పెద్ద సంఖ్యలో చేరుకున్న స్థానికులను అదుపు చేయడం పోలీసులకు ఒకింత కష్ట తరంగా మారింది.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

జరిగిన నష్టం పూడ్చలేనిది : ఎమ్మెల్యే

అగ్నిప్రమాదంతో జరిగిన నష్టం పూడ్చలేనిదని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ప్రమాద స్థలాన్ని సోమవారం ఆయన పరిశీలించి, దుకాణం యజమాని కటకం సునీత, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వ పరంగా వీలున్నంత మేర సాయం చేసేందుకు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిమాపక శాఖ అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు.
లోతుగా దర్యాప్తు చేయాలని స్థానిక ఎమ్మెల్యే ఈ సందర్భంగా సిఐని కోరారు. స్థానిక ఎమ్మెల్యే వెంట పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఆనందపురంలో ముగ్గురు ఎస్ఐలు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి- ఆనందపురం : ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్తగా ముగ్గురు ఎస్ఐలు సోమవారం బాధ్యతలు చేపట్టారు. గంట్యాడ సంతోష్ గతంలో ఆరిలోవ, దువ్వాడ, ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేశారు. పందిరి శివ గతంలో నాలుగో పట్టణ పోలీసుస్టేషన్, ఆరిలోవ, ఎయిర్‌పోర్టు స్టేషన్లలో పనిచేసి ఆనందపురం బదిలీపై వచ్చారు. ట్రాఫిక్ ఎస్ఐ ఇ.అప్పలరాజు గతంలో పద్మనాభంలో విధులు నిర్వర్తించి బదిలీపై ఇక్కడికి వచ్చారు. వారికి స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సబ్ ఇన్‌స్పెక్టర్లు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని చెప్పారు.

కార్తీకానికి భీమిలి అందాలు స్వాగతం

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

అభివృద్ధి, సంక్షేమానికే ప్రాధాన్యత

ప్రజాశక్తి -గాజువాక : అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తెలిపారు. జివిఎంసి 65వ వార్డులో రూ.79.21 లక్షల వ్యయంతో భానోజీతోట, కెవెల్.రావునగర్, వాంబేకాలనీ, టిఎన్ఆర్ నగర్ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, కాలువలు, మెట్ల మార్గాలకు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడుతో కలిసి సోమవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండవాలు ప్రాంతాల ప్రజల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి, వాటికి అంచనాలు రూపొందించి పనులు చేపడుతున్నామని తెలిపారు. కొండవాలు ప్రాంతాల్లో మెట్ల మార్గం సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ డిఇ అప్పారావు, వార్డు నాయకులు మద్దాల అప్పారావు, లోకనాథం, మంగునాయుడు, ఇరోతి గణేష్ పాల్గొన్నారు.

భీమిలి తీరంలో సాగరకన్య

ప్రజాశక్తి -భీమునిపట్నం : కార్తీకానికి భీమిలి అందాలు స్వాగతం పలుకుతున్నాయి. ఇక్కడి సాగరతీరం ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. స్థానికంగా ఉన్న లైట్‌హౌస్, గంట స్తంభం, పావురాల పార్కు, మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములు, గోకుల్, చిల్డ్రన్స్ పార్కులు సందర్శించిన వారి అనుభూతులు మర్చిపోలేనివి. సాగరతీరంలో ఉన్న పార్కుల్లో గడిపే కొద్ది క్షణాలు కూడా మధురాను భూతులను పంచుతాయి.

సాగర తీరాన కొలువైన బొమ్మలు...

సాగర తీరాన పార్కుల్లో డాల్ఫిన్, మత్స్యకారుల బొమ్మలు, సాగరకన్య, బుద్ధుని విగ్రహం ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయి.

పావురాల పార్కుసందర్శన ఓ అనుభూతి

కుందేళ్ళు, పావురాలు, తాబేళ్లతో ఉన్న పావురాల పార్కును సందర్శించిన అనుభూతి మర్చిపోలేనిది. తాబేళ్ల బుడిబుడి నడకలు, కుందేళ్ళ గెంతులు, పావురాల సందడి పిల్లల్లో ఎంతో సంతోషాన్ని నింపుతాయి. పిల్లలు జొన్న పొత్తుల గింజలను పావురాలు, కుందేళ్ళకు వేసి అవి తింటున్న సమయంలో సంబర పడిపోతారు.

చూడ ముచ్చటైన సంద్రం...

భీమిలిలో ఎటు చూసినా నీలి సంద్రం సోయగాలు, పచ్చని చెట్లు, పూల పరిమళాలు, ఎత్తైన ఇసుక తిన్నెల వయ్యారాలు కనబడతాయి. మరో వైపు ఆధ్యాత్మికతను పంచే ఆలయాలు, చరిత్రకు సజీవ సాక్ష్యంగా నిలిచే బౌద్ధారామాలు, గంటస్తంభం, పురాతన కట్టడాలు మైమరిపిస్తాయి.

ఇలా ఎన్నో అందాలు భీమిలి - విశాఖ తీరంలో కనువిందు చేస్తుండడంతో వైజాగ్ వచ్చిన ప్రతి వారూ భీమిలి అందాలను కూడా చూడాలని అనుకుంటారు. ఎర్రమట్టి దిబ్బలు, తొట్లకొండ, రామానాయుడు స్టూడియో చూడదగిన ప్రదేశాలు. భీమిలి అందాలు చూసేందుకు అటు శ్రీకాకుళం జిల్లాలోని శ్రీకాకుళం, రణస్థలం, లావేరు, విజయనగరం జిల్లా భోగాపురం, డెంకాడ, పూసపాటిరేగ, ఉమ్మడి విశాఖ జిల్లాలోని అనకాపల్లి, నర్సీపట్నం తదితర ప్రాంతాల నుంచి ఏటా ఇక్కడకు వన భోజనాలకు వస్తుంటారు.

లైట్ హౌస్

పార్కులో తిరుగాడుతున్న పావురాలు, బాతులు

పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న కెకె.రాజు తదితరులు

పార్కు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 26వ వార్డు పరిధి రామకృష్ణనగర్, చాకలిపేట వద్ద రూ.16.30 లక్షల వ్యయంతో నూతన పార్కు నిర్మాణం కోసం వార్డు వైసిపి ఇన్‌ఛార్జి పీలా వెంకటలక్ష్మి ఆధ్వర్యాన ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీనియర్ సిటిజన్స్ సేద తీరేందుకు, పిల్లలు ఆడుకునేందుకు వీలుగా పార్కు నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇ శ్రీనివాసరాజు, ఎఇ నిహారిక, జెసిఎస్ మండల కన్వీనర్ బులుసు జగదీష్, రామలింగేశ్వర స్వామి ఆలయం చైర్మన్ బొడ్డేటి కిరణ్, డైరెక్టర్ పాండవ శ్రీను, నాయకులు గంధ్రేటి రవిబాబు, నవాబ్, బాబ్ జాన్, ఫరూక్, సుశీల, శేషు, రాము, హరి, గౌస్య, లలిత, విజయ లక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వికలాంగ ఉపకరణాలకు 1న గుర్తింపు శిబిరం

ప్రజాశక్తి -గోపాలపట్నం : వికలాంగులకు వీల్‌చైర్లు, మోటరైజడ్ ట్రై సైకిళ్ళు, క్రచ్చస్, బ్లైండ్ స్టిక్స్, వినికిడి యంత్రాలు, మానసిక వికలాంగులకు కావల్సిన కిట్స్ పంపిణీకి గుర్తింపు శిబిరాన్ని డిసెంబర్ 1వ తేదీన పశ్చిమ నియోజకవర్గ పరిధి బుచ్చిరాజుపాలెంలోని విష్ణు ప్రియ ఫంక్షన్ హాల్ నిర్వహించనున్నట్లు బిజెపి రాష్ట్ర ప్రోటోకాల్ కన్వీనర్ బాల రాజేశ్వరరావు తెలిపారు. రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అలీమ్ కో సహకారంతో ఆ రోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. దివ్యాంగులందరూ వయో భేదము లేకుండా శిబిరములో పాల్గొని రిజిస్ట్రేషన్ చేయించుకొని ఉపకరణాలు పొందాలని సూచించారు. పేరు నమోదుకు సదరం సర్టిఫికెట్, ఆధార్, తెల్ల రేషన్‌కార్డు జెరాక్స్‌లు, పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు 2 తీసుకొని రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9848461398ను సంప్రదించాలని సూచించారు.

జాతీయ సమైక్యత శిబిరానికి ఎయు విద్యార్థులు

ప్రజాశక్తి-విశాఖపట్నం : జాతీయ సేవా పథకం ఆధ్వర్యాన పశ్చిమబెంగాల్‌లోని కల్యాణి యూనివర్సిటీలో నిర్వహిస్తున్న జాతీయ సమైక్యత శిబిరానికి ఎయు విద్యార్థులు 8 మంది ఎంపికయ్యారు. వీరిని ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య కె.సమత తన కార్యాలయంలో అభినందించారు. ఎయు పేరుతెచ్చే విధంగా విద్యార్థులు నడుచుకోవాలని సూచించారు. ఈ నెల 29 నుంచి డిసెంబర్ 5వ తేదీ వరకు జరిగే జాతీయ సమైక్యత శిబిరంలో విద్యార్థులతోపాటు ప్రోగ్రాం అధికారి పాల్గొంటారు. కార్యక్రమంలో ఎయు ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఎకో వైజాగ్‌ను జయప్రదం చేద్దాం : జియ్యాని

ప్రజాశక్తి-వేపగుంట : ప్రతి సోమవారమూ పది మొక్కలు నాటి ఎకో వైజాగ్‌ను జయప్రదం చేద్దాం అని జివిఎంసి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం కరాస పార్కులో 20 ఔషధ గుణాలు కలిగిన మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రీన్ క్లైమేట్ టీం నేతృత్వంలో ప్రతి సోమవారం ఔషధాలు, పండ్లు, పువ్వులు ఇచ్చే మొక్కలు, పక్షులు గూళ్ళు పెట్టుకునేందుకు అవకాశం ఉన్న మొక్కలు నాటుతున్నామని చెప్పారు. తులసి, రావి, వేప, మారేడు, మర్రి, అశోక, ఉమ్మ, (ఉసిరి) అరటి, చందనం, వెదురు, మేడి, జమ్మి, మామిడి తదితర మొక్కలను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్‌జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, వాలంటీర్లు రాజేశ్వరి, రవితేజ, సెంట్రల్ యూనివర్సిటీ బొటనీ విద్యార్థి మని జోష్టవి పాల్గొని మాట్లాడారు.

రోడ్డు విస్తరణ పరిహార చెక్కులు అందజేత

చెక్కులను అందజేస్తున్న కెకె.రాజు

ప్రజాశక్తి -మాధవధార : జివిఎంసి 51వ వార్డు పరిధి మాధవధార అంబేద్కర్ కాలనీ-3లో రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్ళు, దుకాణాలు నష్టపోయిన పలువురికి ప్రభుత్వం మంజూరు చేసిన నష్ట పరిహార చెక్కులను మాధవధార వుడా కమ్యూనిటీ హాల్లో ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు, వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా కెకె.రాజు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజా పక్షాన నిలబడి పాలన సాగిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఎసిపి రామకృష్ణ, టిపిఒ విజయ్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారావుమాస్టర్, పైడి శ్రీను, నాయకులు దమయంతి, రాణి, రత్నం, లక్ష్మణ్, శ్రీను, శ్యామ్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మురుగునీటికి అడ్డుకట్ట

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-సింహాచలం: సింహాచల దేవస్థానం అనుబంధంలో కొండ దిగువన ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లే దారిలో ప్రవహిస్తున్న మురుగు నీటి ప్రవాహానికి అడ్డుకట్ట వేశారు. 'వెంకన్న భక్తులు మురుగునీరు దాటాల్సిందే' శీర్షికన ప్రజాశక్తిలో ఆదివారం ప్రచురితమైన కథనానికి సింహాచలం దేవస్థానం అధికారులు స్పందించారు. ఈవో సింగాల శ్రీనివాసమూర్తి సోమవారం వెంకన్న ఆలయాన్ని దర్శించి దారిలో ప్రవహిస్తున్న మురుగునీటిని పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. దీంతో సోమవారం సాయంత్రం స్వామివారు వెళ్లే సమయానికి మురుగు నీటి ప్రవాహానికి అడ్డుకట్ట వేసి, పరిసరాలను పరిశుభ్రం చేశారు. వెంకన్న ఆలయంలో జరుగుతున్న సేవల కార్యక్రమాలు, భక్తులకు అందుతున్న సౌకర్యాలను అర్చకులు భార్గవను గుమస్తా నాయుడు అడిగి తెలుసుకున్నారు. ఆలయంలో ఏమన్నా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

మురుగు నీటి ప్రవాహాన్ని ఆపి శుభ్రపరిచిన దృశ్యం

'ఉత్తరం'లో గ్రీవెన్స్

ప్రజాశక్తి-సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు వైసిపి సమన్వయకర్త కెకె.రాజు సోమవారం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వచ్చి నియోజకవర్గానికి చెందిన సమస్యలతో కూడిన వినతిపత్రాలను కెకె.రాజుకు అందించారు. వినతిపత్రాలను పరిశీలించిన కెకె.రాజు అధికారులతో మాట్లాడి కొన్నింటిని వెంటనే పరిష్కరించారు. మరికొన్నింటికి సంబంధించి అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఘనంగా గురునానక్ జయంతి

ప్రజాశక్తి-సీతమ్మధార : విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధిలోని గురుద్వార మందిరంలో సోమవారం గురునానక్ 554 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్, అల్లు శంకరరావు, 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, నాయకులు ఆనంద్ సింగ్, హెచ్‌ఐ.ఫరూకి, పీలా వెంకటలక్ష్మి, ఆళ్ల శివగణేష్, అమర్‌రెడ్డి, కోడూరి సుశీల తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి వీసీకి అభినందనలు

ప్రజాశక్తి-విశాఖపట్నం : ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన ఆచార్య కె.సమతను ఎయు ఓఎస్‌డి ఆచార్య కె.కృష్ణమోహన్, సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జిఎస్ఎన్.రాజు, పలువురు ఆచార్యులు, అధికారులు, విద్యార్థులు, ఉద్యోగులు సోమవారం అభినందించారు. శుభాకాంక్షలు తెలియజేశారు.

మహాధర్నాకు తరలి వెళ్లిన కార్మిక, కర్షకులు

ప్రజాశక్తి-అనకాపల్లి

కేంద్రంలోని మోడీ ప్రభుత్వ కార్మిక, కర్షక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్త కార్మిక, రైతు సంఘాల పిలుపుమేరకు ఈనెల 27, 28 తేదీల్లో విజయవాడలో జరుగుతున్న మహాధర్నాకు అనకాపల్లి జిల్లాకు చెందిన 200 మంది కార్మికులు, రైతులు, ఆయా సంఘాల నాయకులు సోమవారం ఉదయం జన్మభూమి ఎక్స్‌ప్రెస్ రైలులో బయలుదేరి వెళ్లారు. సిఐటియు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఆర్ శంకరరావు, కోశాధికారి వివి శ్రీనివాసరావు, ఇతర ఆఫీస్ బేరర్స్ నేతృత్వంలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికులు వందేళ్లపాటు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్‌గా కుదించి యజమానులకు అనుకూలంగా మార్చిందని విమర్శించారు. ప్రతి 30 నిమిషాలకు ఒక రైతు మరణిస్తున్నా దేశంలో రైతులు గిట్టుబాటు ధర లేకుండా చేసిందన్నారు. రైతాంగానికి అందుతున్న విద్యుత్తును కూడా లేకుండా చేయటానికి విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చి విద్యుత్ రంగాన్ని పూర్తిగా కార్పొరేట్ శక్తులు చేతుల్లో పెడుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు గనిశెట్టి సత్యనారాయణ, ఆర్.రాము, సిహెచ్ రూపాదేవి, జి.వరలక్ష్మి, వి.సత్యవతి, శాంతి, రైతు సంఘం నాయకులు కర్రి అప్పారావు, ఎం.అప్పలరాజు, జి.నాయనబాబు, అంగన్వాడీ, ఆశ, విఒఎ, మిడ్డే మీల్స్, ఫార్మా, ముఠా, బిల్డింగ్, క్రేప్స్ తదితర యూనియన్ల సభ్యులు రైతులు, కౌలు రైతులు, కార్మికులు పాల్గొన్నారు.

అనకాపల్లి రైల్వే స్టేషన్‌లో కార్మికులు, రైతులు, ఆయా సంఘాల నాయకులు

విద్యార్థులకు నగదు అందజేస్తున్న ముత్యాల వెంకటేశ్వరరావు

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తే ఉత్తమ భవిష్యత్తు ఉంటుందని ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్) అన్నారు. స్థానిక నరసంగరావుపేట తన ప్రధాన కార్యాలయంలో క్రీడలను ప్రోత్సహించేందుకు గవరపాలెం మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు రూ.15 వేలు నగదును సోమవారం అందించారు. వివిధ క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారం, ఇతర ఇతర వ్యయాల నిమిత్తం ఈ నగదును అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, క్రీడాకారులు, పాఠశాల బోధనా సిబ్బంది, ఎం.వి.ఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

లభ్యం కాని రాజేష్ ఆచూకీ

ప్రజాశక్తి- అచ్యుతాపురం

తంతడి సమీపంలో ఆదివారం సముద్రంలో గల్లంతైన జంగాల రాజేష్ ఆచూకీ రెండు రోజూ లభ్యం కాలేదు. రాజేష్ గురించి మత్స్యకారులు, పోలీసులు తీరం వెంబడి గాలింపు చర్యలు చేశారు. అయినప్పటికీ ఎక్కడ కనిపించడం లేదని సిఐ మురళిరావు తెలిపారు. దీంతో రాజేష్ తల్లిదండ్రులు బంధువులు బోరున విలపిస్తున్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్ష, కార్యదర్శులుగా గీతాకృష్ణ, రమణ

ప్రజాశక్తి-అనకాపల్లి

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) అనకాపల్లి జిల్లా కొత్త కార్యవర్గం ఎన్నికైంది. అనకాపల్లి కేంద్రంగా ఈ నెల 25 26 తేదీల్లో జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభల్లో ఈ ఎన్నిక జరిగింది. ఈ జిల్లా మహాసభల్లో అనకాపల్లి కేంద్రంగా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు. అనకాపల్లి జిల్లాలో ఉన్న విద్యారంగ సమస్యలన్నింటినీ పరిష్కరించే వరకు పోరాటాలు ఉధృతం చేయాలని నిర్ణయించారు. అనంతరం జరిగిన జిల్లా కార్యవర్గ ఎన్నిక జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా జి.గీతాకృష్ణ, కార్యదర్శిగా మామిడి రమణ, ట్రెజరర్‌గా ఎస్ రమణ, సంయుక్త కార్యదర్శులుగా బాలాజీ, ప్రసాదు, ఉపాధ్యక్షులుగా కామేష్, ఆది కేశవ, శ్రీను, 18 మంది జిల్లా కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ మహాసభలో దాదాపు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

జి.గీతాకృష్ణ,

మామిడి రమణ

ఈ-చలానా రద్దు చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

వాహనదారుల మీద ఉన్న పాత పోలీస్ ఈ-చలనాలు రద్దు చేసి డ్రైవర్లకు జీవనోపాధి కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐటీయూసీ) అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ కోరారు. ఈ మేరకు సోమవారం అనకాపల్లి ట్రాఫిక్ సిఐ టి.శ్రీనివాస్‌కు ఆటో కార్మికులు తరుపున పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం లక్ష్మణ మాట్లాడుతూ ఆటోలో స్కూల్ పిల్లలు 10 తరగతి లోపు పిల్లలకు 10మంది, కాలేజీ పిల్లలకు 8 మంది ఆటోలో తీసుకు వెళ్లడానికి పర్మిషన్ ఇవ్వాలని కోరారు. ఆటో కార్మికులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించాలని, ఆటోలకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు కోరిబిల్లి జగదీష్, ఫెడరేషన్ నాయకులు పిల్ల రాజు, పెద్దిరెడ్ల నాగేశ్వరరావు, మాణిక్యం, వెంకటేష్,సి హెచ్. నాయుడు, అప్పారావు, జగన్, చిరంజీవి పాల్గొన్నారు.

విజేతలను అభినందిస్తున్న ఎంపీ డాక్టర్ సత్యవతి

తైక్వాండో విజేతలకు ఎంపీ సత్యవతి అభినందనలు

ప్రజాశక్తి -అనకాపల్లి

ఈ నేల 21, 22, 23 తేదీలలో కడప జిల్లా కోడూరులో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో తైక్వాండో పోటీల్లో విజేతలను అనకాపల్లి ఎంపీ డాక్టర్ బివి. సత్యవతి అభినందించారు. స్థానిక జీవీఎంసీ హైస్కూల్‌కి చెందిన డిఎస్-ఎస్ అంజనీ ప్రియ, అండర్ 17లో 68 కేజీల విభాగంలో గోల్డ్ మేడల్ డి జాహ్నవి, అండర్ 19లో 48 కేజీల విభాగంలో కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా వారు ఎంపీ డాక్టర్ సత్యవతి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆమె చేతుల మీదుగా మెడల్, సర్టిఫికెట్స్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కోచ్ మురళీకృష్ణ, కోచ్ డివి రమేష్, డి.కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవి, ఎయిడ్స్ పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

కార్మికులకు హెచ్ఐవి, ఎయిడ్స్ పరీక్షలు

ప్రజాశక్తి -కశింకోట : ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు సీడ్ మొబైల్ ఐసీటీసీ ఆధ్వర్యంలో సోమవారం తాళ్లపాలెం చెట్టినాడ్ సిమెంట్ కంపెనీలో వలస కార్మికులు 48 మందికి హెచ్ఐవి/ఎయిడ్స్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం హెచ్ఐవి/ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మొబైల్ ఐసీటీసీ కౌన్సిలర్ అర్జున్ మాట్లాడుతూ ఎయిడ్స్‌పై అవగాహన కలిగి, ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని కోరారు. ఎన్‌జిఓ ప్రాజెక్ట్ మేనేజర్ గండుపల్లి దిల్లేశ్వరి మాట్లాడుతూ కార్మికులకు హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కల్పించి కండోమ్ ఏ విధంగా ఉపయోగించాలి, సుఖ వ్యాధి లక్షణాలు, హెచ్ఐవి ఎన్ని రకాలుగా వ్యాపిస్తుందో వివరించారు. ఈ కార్యక్రమంలో చెట్టినాడ్ సిమెంట్ కంపెనీ ఏజీఎం హెచ్ఆర్ ఎం.నరసింహారాజు, ఎల్‌టీ కె.కిషోర్ కుమార్, యాక్సెప్ట్ ఎన్జీవో ఓఆర్‌డబ్ల్యు జి.వెంకట మోహన్, కౌన్సిలర్ ఆర్.కాంచన తదితరులు పాల్గొన్నారు.

15 నుంచి 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీలు

జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

ప్రజాశక్తి - అనకాపల్లి

డిసెంబర్ 15 నుండి 2024 ఫిబ్రవరి మూడవ తేదీ వరకు 51 రోజులు జిల్లా మొత్తం ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలతో సంబరంగా ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చైర్మెన్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం "ఆడుదాం ఆంధ్రా" గోడపత్రిక (పోస్టర్)ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 15 ఏళ్ల పైబడిన యువతను క్రీడలలో ప్రోత్సహించడం, ఆరోగ్యకరమైన జీవన శైలిని పెంపొందించేందుకు గ్రామ, వార్డు, మండల, నియోజకవర్గ, రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ/వార్డు స్థాయి పోటీల్లో గెలుపొందిన జట్టు మండల స్థాయికి, అక్కడ గెలుపొందిన జట్టు నియోజకవర్గ స్థాయికి, అక్కడ గెలుపొందిన జట్టు జిల్లా స్థాయికి, అక్కడ గెలుపొందిన జట్టు రాష్ట్ర స్థాయికి ఎంపిక అవుతాయని వివరించారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ,ఖో-ఖో తో పాటు వ్యక్తిగత క్రీడలైన యోగా, టెన్ని కాయిట్, మారథాన్ పోటీలను నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లాలో పోటీల నిర్వహణకు కావలసిన సామాగ్రిని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అందిస్తుందన్నారు. అనకాపల్లిలో డిసెంబర్ 15 నుండి ప్రారంభమై ఫిబ్రవరి 3వ తేదీన విశాఖపట్నంలో రాష్ట్ర స్థాయి సంబరాలతో ముగుస్తాయని తెలిపారు. ఆడుదాం ఆంధ్ర టోర్న మెంట్‌కి సంబంధించి క్రీడాకారుల రిజిస్ట్రేషన్ ఈ నెల 27 నుండి ప్రారంభించామన్నారు. 15 ఏళ్ల పైబడిన యువతి యువకులు వారికి సమీపంలో ఉన్న సచివాలయంలో తమ పేర్లు http://aadu-damandhra.ap.gov.in/login వెబ్ సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, డిఆర్‌ఓ, బి.దయానిధి, గ్రామ వార్డు సచివాలయాల (జి.ఎస్.వి.ఎస్) ప్రత్యేక అధికారి మంజులవాణి, జడ్పీ సీఈవో పోలి నాయుడు, డ్రామా పిడి సందీప్, జిల్లా క్రీడాధికారి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, జెసి జాహ్నవి, పలు శాఖల అధికారులు

లింగ వివక్షపై అవగాహన

ప్రజాశక్తి-దేవరాపల్లి

జెండర్ క్యాంపెయిన్‌లో భాగంగా స్థానిక రామాలయం వద్ద మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు జి. రమాదేవి అధ్యక్షతన స్వయం సహాయక సంఘాల సభ్యులకు సోమవారం సమావేశం నిర్వహించి లింగ వివక్షపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వెలుగు ఏపిఎం ప్రభాకర్ మాట్లాడుతూ హింసను, దాని రూపాలన్నింటినీ గుర్తించాలన్నారు. జెండా ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ కార్యక్రమాలు దశలవారీగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వివోఎలు, ఎంఎంఎస్ సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.

ర్యాలీ చేస్తున్న స్వయం సహాయ సంఘాల మహిళలు

రత్నాకర్‌కు మెమోంటో అందజేస్తున్న మందిరం ప్రతినిధులు

ఘనంగా షిర్డీసాయి మందిర వార్షికోత్సవం

ప్రజాశక్తి-అనకాపల్లి : మండలంలోని కొత్తూరు పంచాయతీ ఎన్‌జీవోస్ కాలనీలో షిరిడిసాయి మందిరం 14వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ షిరిడిసాయి బాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం మందిరం నిర్వాహకులు దాడి రత్నాకర్‌ను శాలువాతో సత్కరించి బాబావారి మెమోంటో అందజేశారు. అనంతరం ఇక్కడ భక్తులకు ఏర్పాటు చేసిన భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని దాడి రత్నాకర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు ఆళ్ల అప్పలనాయుడు, సర్పంచ్ వరహాలబాబు, విల్లూరి రాజశేఖర్, వరహాలరాజు, మాజీ డిటి శివానంద, ఆలయ ప్రధాన అర్చకులు దివాకర్, బొడ్డపాటి చినరాజారావు, బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మొల్లి రమణబాబు, ఇంటి త్రినాధ్, యల్లపు శ్రీనివాస్, నందవరపు కుమార్, నమ్మి శ్రీను, ఎన్‌జీవోస్ కాలనీ యూత్ పెంటకోట సాగర్, పరమేష్, గణేష్, ముక్కు శంకరరావు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - కశింకోట, మునగపాక : ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకంలో కింద కశింకోట మండలం వెదురుపర్తి నుండి పెదపాడు మీదుగా మునగపాకకు సుమారు 4.3 కోట్లతో నిర్మాణం చేస్తున్న రోడ్డు పనులను అనకాపల్లి ఎంపీ డాక్టర్ బివి సత్యవతి సోమవారం పరిశీలించారు. మునగపాక ఎంపీపీ జయలక్ష్మి, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, రెండు మండలాల నాయకులతో అధికారులతో కలిసి ఆమె పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఈ రోడ్డు మార్గంలోని మూడు వంతెనలు వెడల్పు చేసి పునర్నిర్మాణం చేయడానికి కేంద్ర నిధులు సుమారు రూ.5.8 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు.

ప్రారంభానికి సిద్ధమైన శివాలయం

ప్రజాశక్తి -వడ్డాది : బుచ్చెయ్యపేట మండలం బంగారమెట్ట నుండి పి.భీమవరం రోడ్డు మార్గంలో నిర్మించిన భీమలింగేశ్వరస్వామి ఆలయం ప్రారంభానికి సిద్ధమైంది. ఈ ఆలయంలో ఆలయ ధ్వజ స్తంభ పసిడి కలశ ప్రతిష్ఠ, విఘ్నేశ్వర స్వామి కుమారస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఈనెల 29న జరగనుందని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ నెల 28న మంగళవారం ఉదయం 8 గంటలకు గణపతి పూజ జరుగుతుందని, 29న బుధవారం ఉదయం 6.30 గంటలకు ప్రతిష్ఠ పూర్ణాహుతి ఉంటుందని పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ, అయ్యప్ప శివ భవాని భక్తులకు ప్రత్యేక బిక్ష సదుపాయం ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు తమరాన దాసు, కాళ్ళ కోటేశ్వరరావు తెలిపారు.

రోగులకు బెడ్‌షీట్లు, పళ్లు, రొట్టెల పంపిణీ

ప్రజాశక్తి- కశింకోట

మాజీ మంత్రి, విశాఖ ఉత్తరం నియోజకవర్గం శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలలో భాగంగా సోమవారం మండలంలోని తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బెడ్ షీట్లు, పళ్ళు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి వేగి గోపికృష్ణ, టిడిపి నాయకులు గొంతిని శ్రీనివాసరావు, నైనవంశెట్టి రమణారావు, ఉల్లింగల రమేష్, కలగా సోమేశ్వరరావు, జెర్రిపోతుల నూకునాయుడు, సర్పంచ్ కర్రి దుర్గునాయుడు, ఆడ్ర ప్రసాద్, నారిపిల్లి ప్రసాద్, మాజీ సర్పంచ్‌లు బుదిరెడ్డి గంగయ్య ఒమ్మి కోటేశ్వరరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బెడ్ షీట్లు అందిస్తున్న టిడిపి నాయకులు

సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖాతర్ చేస్తున్న

థియేటర్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

సుప్రీమ్ కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ థియేటర్ యాజమాన్యాలు అనుసరిస్తున్న చర్యలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతకాయల శివాజీ మాట్లాడుతూ సినిమా థియేటర్లో పార్కింగ్ ఫీజులు వసూళ్లు చేయరాదని, తినుబండారాలు, శీతల పానీయాల ధరలు తగ్గించాలని ఆదేశించినా అమలు కావడంలేదన్నారు. అనకాపల్లి జిల్లాలో సినిమా థియేటర్లో బయట కంటే మూడు నుండి నాలుగు రెట్లు అధికంగా వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి సినిమా థియేటర్లో బైక్ పార్కింగ్ ఫీజు 20 రూపాయలు, కార్ పార్కింగ్ ఫీజు 60 రూపాయలు వసూలు చేస్తున్నారని, ఇప్పటికే సినిమా టిక్కెట్ల ధరలు పెరగడంతో ప్రజలు వినోదానికి దూరమవుతున్నారని పేర్కొన్నారు. తినుబండారాలు యాజమాన్యం చెప్పిన రేట్లకే కొనుగోలు చేయాల్సి వస్తుందని, బయట అర లీటర్ వాటర్ బాటిల్ 10 రూపాయలు ఉంటే థియేటర్లో 30 రూపాయలు అమ్ముతున్నారన్నారు. దీనికి కలెక్టర్ స్పందించి అన్ని థియేటర్లకు సర్క్యులర్ పంపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు గొర్లి తరుణ్, సూరాడ రమణ, శివ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం చూపుతున్న డివైఎఫ్ఐ నాయకులు

వెంకటేశ్వరస్వామి గుడికి

విద్యుత్ స్తంభాలు వేయకుండా అడ్డుపడటం సిగ్గు చేటు

ప్రజాశక్తి-దేవరాపల్లి

మండలంలోని మారేపల్లి రెవెన్యూ సర్వే నెంబరు 111/1లో ఉన్న వందల ఏళ్ల నాటి వెంకటేశ్వరస్వామి గుడికి విద్యుత్ స్తంభాలు వేయకుండా అడ్డుపడటం సిగ్గు చేటని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి వెంకన్న సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ గుడికి ఆనుకొని ఉన్న మారేపల్లి రెవెన్యూ, సర్వే నెంబర్ 115లో 23.15 ఎకరాల దేవుని మాన్యం భూమిని కాజేయడానికి ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి వెంచర్ వేసి, కొండను దొలిచి 30 అడుగుల రోడ్డు వేయడానికి పూనుకుంటే, దానిపై ఫిర్యాదులు అందడంతో దేవదాయశాఖ అధికారులు రిజిస్ట్రేషన్లు నిలుపుదల చేశారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గుడి ధర్మకర్తల వారసులు, గ్రామస్తులు చందాలు వేసుకొని గుడికి విద్యుత్ సౌకర్యం కల్పించడానికి విద్యుత్ శాఖకు డీడీ రూపంలో డబ్బులు చెల్లించారని, అయినా విద్యుత్‌శాఖ అధికారులు టెక్నికల్ సమస్యలు వెతుక్కుంటూ అనుమతులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటి వరకు రియల్ ఎస్టేట్ వ్యాపారికి అండగా ఉన్న ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, భూ ఆక్రమణదారులు కలిసి గుడికి విద్యుత్ స్తంభాలు వేయకుండా అడ్డం పడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా గుడికి విద్యుత్ సరఫరాకు సహకారం అందించాలని, లేకుంటే పతనం తప్పదని హెచ్చరించారు.

ఆర్‌బికె, సచివాలయం ప్రారంభం

ప్రజాశక్తి-చోడవరం

మండలంలోని వెంకన్న పాలెంలో కొత్తగా నిర్మించిన గ్రామ సచివాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రైతు భరోసా కేంద్రం భవనాలను ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా వెంకన్నపాలెం గ్రామానికి నాలుగున్నరేళ్లలో రూ.40 కోట్లు ప్రభుత్వం అందించిందని చెప్పారు. సచివాలయ భవనాల ప్రాంగణానికి 5 లక్షల రూపాయలతో ప్రహరీ నిర్మాణానికి మండల పరిషత్ నిధుల నుండి మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. వెంకన్నపాలెం, నరసాపురం గ్రామాలకు చెందిన ఈ సచివాలయ భవనం విశాఖ, అనకాపల్లి రోడ్డును అనుసంధానం చేసే ప్రదేశంలో ఉన్నందున భవిష్యత్తులో మంచి అభివృద్ధి జరిగే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాసు, వైస్ ఎంపీపీ బుద్ద గంగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువక సత్యారావు, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా నర్సింగ్‌రావు, పిఆర్‌డిఈ ప్రసాద్, ప్రాజెక్టు డిఈ మోహన్, ఎంపీడీవో ఎస్‌డి శ్యామసుందర్, వైసిపి మండల అధ్యక్షుడు దొడ్డి వెంకటరావు, స్థానిక సర్పంచ్ ఈశ్వరరావు, బొడ్డు శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.

గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

యువగళం పాదయాత్రలో జిల్లా నేతలు

పాదయాత్రలో పాల్గొన్న చోడవరం నియోజకవర్గ ఇన్‌చార్జి బత్తుల

ప్రజాశక్తి- బుచ్చెయ్యపేట

తూర్పుగోదావరి జిల్లా రాజోలు నియోజకవర్గం నుండి సోమవారం పున:ప్రారంభమైన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో జిల్లా నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. టిడిపి చోడవరం నియోజకవర్గం ఇన్‌చార్జి బత్తుల తాతయ్యబాబు, నాయకులు పాల్గొని లోకేష్‌కి సంఘీభావం తెలియజేశారు. లోకేష్ పాదయాత్రకు విశేష స్పందన లభిస్తుందని తాతయ్య బాబు ఈ సందర్భంగా తెలిపారు.

అనకాపల్లి : యువ గళం పాదయాత్ర తిరిగి ప్రారంభమైన నేపథ్యంలో రాజోలు పి.గన్నవరంలో నారా లోకేష్‌ను టిడిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు సోమవారం కలుసుకొని యువ గళం పాదయాత్ర విజయవంతంగా సాగాలని లోకేష్‌కు అభినందనలు తెలిపారు. ఈనెల 25న జరిగిన బీసీ సదస్సు విజయవంతమైందని లోకేష్‌కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాసరావు, కడిమిశెట్టి నరసింహారావు, కాండ్రేగుల సత్యనారాయణ, కాండ్రేగుల గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కబేళాలకు తరలిస్తున్న 36 పశువులు స్వాధీనం

ప్రజాశక్తి- కశింకోట : విజయనగరం నుండి హైదరాబాద్‌లో కబేళాలకు లారీలో తరలిస్తున్న 36 పశువులను కశింకోట జాతీయ రహదారిలో పరమటమ్మ ద్వారం వద్ద సోమవారం పోలీసులు పట్టుకున్నారు. ముందుగా అందిన సమాచారం మేరకు కాపుకాసి పట్టుకున్నట్లు కశింకోట ఎస్ఐ ఆదినారాయణ రెడ్డి తెలిపారు. పశువుల విలువ సుమారుగా రూ.4 లక్షలు ఉంటుందని ఆయన తెలిపారు. లారీ డ్రైవర్ రామారావును అదుపులో తీసుకున్నారు. ఎస్ఐ కేసు నమోదు చేశారు.

ఘనంగా కార్తీక పౌర్ణమి దీపారాధన

ప్రజాశక్తి- సబ్బవరం : సబ్బవరం మేజర్ పంచాయితీ శివారు ఆదిరెడ్డి పాలెం గ్రామంలో కెవి స్వామీజీ ధ్యాన మందిరంలో సోమవారం కార్తీక పౌర్ణమి దీపారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా టిటిడి ప్రచార కమిటీ తూర్పుగోదావరి జిల్లా ఇంచార్జ్ తుమ్మిడి రామ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత పొందవచ్చునని తెలిపారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం దీపారాధనను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ప్రచార కమిటీ సభ్యులు నూకల సూర్య ప్రకాష్, బిఎన్ రావు, గ్రామ నాయకులు గొంప దేముడు, కోటాన అప్పారావు, కోటాన రాము, కోటాన కోటయ్య, సింగంపల్లి నాగరాజు, గండి దేముడు, ఎస్ పైడం నాయుడు పాల్గొన్నారు.

స్పందన అర్జీల పరిష్కారం వేగవంతం

ప్రజాశక్తి-అనకాపల్లి

స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీలను మరింత వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి దరఖాస్తులు, ఫిర్యాదులు స్వీకరించారు. తిరస్కరించిన వారికిచ్చే సమాధానంలో అందుకు గల కారణాలను వివరించాలన్నారు. స్పందనకు 301 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ఎక్కువగా భూ సమస్యలు, రేషన్ కార్డుల దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్‌తో పాటు జెసి ఎం.జాహ్నవి డిఆర్‌ఓ బి.దయానిధి, ఎస్‌డిసి ఏ.మహేష్, డ్వామా పీడీ ఇ.సందీప్ దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయ స్పందనకు 37 ఫిర్యాదులు

అనకాపల్లి జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్, "స్పందన" కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సూచించారు. ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. కాగా స్పందన ఫిర్యాదుల్లో ముఖ్యంగా భూ తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో సీఐ పైడపు నాయుడు, ఎస్సై లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్, జెసి

ప్రజాశక్తి
7
మంగళవారం 28 నవంబర్ 2023

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

-డిఎస్‌పి వి.సుబ్బరాజు- మాడుగుల, చీడికాడ పోలీస్ స్టేషన్లు తనిఖీ

ప్రజాశక్తి-మాడుగుల:సమాజంలో సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అనకాపల్లి డిఎస్పి వి.సుబ్బరాజు కోరారు. సోమవారం మాడుగుల పోలీస్ స్టేషన్లో తనిఖీలు నిర్వహించిన ఆయన రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటిపి లేదా తెలియని వారి దగ్గర నుండి ఎటువంటి ఫోన్, మెసేజ్ వచ్చినా స్పందించ వద్దని తెలిపారు. బ్యాంకు ఖాతాలో నగదు మాయం అయితే వెంటనే 1902 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని డీఎస్పీ తెలిపారు.గంజాయి పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టామని, దీనికోసం ప్రత్యేకమైన బృందాన్ని ఏర్పాటు చేసి చెన్నై, భువనేశ్వర్, ఒరిస్సా రాష్ట్రా లలో నిందితుల కోసం సోదాలు కొనసాగుతు న్నాయని తెలిపారు. మాడుగుల పోలీస్ స్టేషన్ పరంగా 2021 నుండి 2023 వరకు రికార్డులు పరిశీలిస్తే క్రైమ్ రేట్ తగ్గిందని డీఎస్పీ తెలిపారు. ప్రతి ఒక్కరి సెల్ ఫోన్‌లో దిశ యాప్ ఉండటం ఎంతో ప్రయోజనకరమని డి.ఎస్.పి చెప్పారు. ఆయన వెంట సీఐ యం.తాతారావు, మాడుగుల ఎస్సై పి.దామోదర్ నాయుడు ఉన్నారు.

గంజాయి నిర్మూలనకు కృషి

చీడికాడ:గంజాయి రవాణా పూర్తి స్థాయిలో నిర్మూలనకు కృషి చేస్తామని అనకాపల్లి డిఎస్పి వి.సుబ్బరాజు అన్నారు. చీడికాడ పోలీస్ స్టేషన్ను ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. మండలం పరిస్థితులపై స్థానిక ఎస్సై రామారావు సీఐ తాతారావులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, గతంలో కంటే నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు.గంజాయి రవాణా గతంలో కన్నా బాగా తగ్గిందని, గతంలో వందల కేజీలు రవాణా చేస్తే ప్రస్తుతం 5, 10 కేజీలు తరలిస్తున్నారని తెలిపారు. గంజాయి రవాణా చేస్తూ మూడుసార్లు పట్టుబడితే పీడీ యాక్ట్ నమోదు చేసి నిందితుడి ఆస్తులు జప్తు చేయడం జరుగుతుందన్నారు. డివిజన్ పరిధిలోని గంజాయి రవాణా చేసిన వారిపై నిఘా పెట్టడమే కాకుండా కొత్తగా రవాణా చేస్తున్న వారిని నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. గంజాయి రవాణా జరిగే ప్రాంతాల్లో చెక్ పోస్టల వద్ద సిబ్బంది అనునిత్యం ఉంటున్నారన్నారు. మొబైల్ చెకింగ్ సైతం అధికం చేయడం జరిగిందని, పండగల సందర్భంగా అశ్లీల నృత్యాలు, కోడిపందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆయన వెంట సిఐ తాతారావు, ఎస్సై రామారావు, ఏఎస్ఐ నాగేశ్వరరావు ఉన్నారు

మాడుగులలో రికార్డులు పరిశీలిస్తున్న డిఎస్‌పి సుబ్బరాజు

శివాలయాలు కిటకిట

ఉపమాకలో క్యూలో ఉన్న భక్తులు

ప్రజాశక్తి - నక్కపల్లి:మండలంలోని ఉపమాక శివాలయంలో భక్తులు పోటెత్తారు. కార్తీక సోమవారం పురస్కరించుకుని తెల్లవారుజాము నుండి చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు.ఆలయ అర్చకులు మహేష్ పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ ప్రాంగణమంతా భక్తులు రద్దీతో కిటకిటలాడింది. ఆలయ చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరరావు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు .

వెంకన్నను దర్శించుకున్న డిసి

నక్కపల్లి:ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన ఉపమాక వెంకన్నను సోమవారం ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ సుజాత దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు డిప్యూటీ కమిషనర్ కుటుంబ సభ్యుల గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. వెంకన్న క్షేత్ర విశిష్టతను ప్రధాన అర్చకులు ప్రసాదాచార్యులు వివరించారు. అనంతరం శేష వస్త్రం సమర్పించి, వెంకన్న జ్ఞాపికను అందజేశారు. ఆమె వెంట ఎండోమెంట్స్ ఇన్స్పెక్టర్ రాజు, రిటైర్డ్ ఈవో రంగనాథ స్వామి పాల్గొన్నారు.

చీడికాడ:కార్తీక మాసం రెండవ సోమవారం సందర్భంగా స్థానిక శివాలయం, జి.కొత్తపల్లి, బి.సింగవరం, ఖండివరం గ్రామాలలో శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. జి.కొత్తపల్లి గిరి నంద ఆశ్రమంలో లక్ష దీపాలతో జ్యోతులు వెలిగించారు.

మునగపాక రూరల్ : కార్తీక మాసం రెండవ సోమవారం సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిట లాడాయి. స్థానిక సాంబశివుని దేవాలయంలో సులాల మహెూత్సవాన్ని పురస్కరించుకొని మహా శివుని దర్శనానికై భక్తులు బారులు తీరారు. వైసిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, సర్పంచ్ దిమ్మ అప్పారావు, పలువురు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరిని ఆలయ కమిటీ చైర్మన్ బూడిద శ్రీనివాసరావు స్వాగతించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలపై విచారణ చేయాలి

ప్రజాశక్తి-డుంబ్రిగుడ: ఏజెన్సీలో గిరిజన నేతరులకు నకిలీ ఎస్టి కుల దవీకరణ పత్రాలు జారీ చేసి ఉండడం పై ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సమగ్ర విచారణ చేపట్టాలని ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పి.సత్యనారాయణ, టి.సూర్యనారాయణ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని గిరిజన సంఘం కార్యాలయంలో సోమవారం ఆ సంఘం సమావేశం జరిగింది .ఈ సందర్భంగా సమస్యలపై సంఘం నాయకులు చర్చించారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన 1/70 చట్టాన్ని ప్రతిష్టంగా అమలు పరచాలన్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా గిరిజన ప్రాంతంలో గిరిజన నేతలు అక్రమ కట్టడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని చెప్పారు. వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టి సుమారు నాలుగున్నర ఏళ్ళు గడుస్తున్న ఇప్పటికీ గిరిజన స్పెషల్ డిఎస్సీ, ఐటీడీఏ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయకపోవడం పై వారు మండిపడ్డారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లలో గిరిజన ప్రాంతంలో గిరిజన అభ్యర్థులతోనే పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

మహిళా సెక్యూరిటీ గార్డులకు ఉద్యోగ భద్రత కల్పించాలని

ఆదివాసీ గిరిజన సంఘం నిరసన

ప్రజాశక్తి -పాడేరు:అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటీడీఏ పరిధిలో 20 గురుకుల ఏకలవ్య పాఠశాలలు, కళాశాలలో పని చేస్తున్న ఆదివాసీ మహిళా సెక్యూరిటీ గార్డులకు తక్షణమే వీధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఐటిడిఏ ఎదుట ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.బాలదేవ్, ఎస్ ధర్మన్న పడాల్, ఆదివాసి మహిళా సెక్యూరిటీ గార్డుల సంఘం జిల్లా నాయకులు గంపరాయి సీతమ్మ, కిలో మమత, ముత్తంగి ప్రశాంతి, కె నిర్మల ఐటీడీఏ పీఓకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ మాట్లాడుతూ, 2022 ఆగస్టు 15 తేదీ నుండి సేవా సుప్రీమ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ద్వారా గురుకులం ఏకలవ్య పాఠశాలలు, కళాశాలలో సెక్యూరిటీ గార్డులుగా నియమించబడి విధులు నిర్వహిస్తున్నారన్నారు. టెండర్ కాంట్రాక్ట్ మారిందనే కారణంతో 60 మంది ఆదివాసి మహిళ సెక్యూరిటీ గార్డులను విధుల్లోనుంచి తొలగించడం అన్యాయమన్నారు. ఈ పరిస్థితి పై జిల్లా కలెక్టర్ కు ఇప్పటికే ఆదివాసి మహిళ సెక్యూరిటీలు ఫిర్యాదు చేశారన్నారు. ఈ సమస్యపై పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిని రెండు మార్లు కలిసారని ఈ మేరకు కాంట్రాక్టర్‌తో మాట్లాడతానని సమస్య పరిష్కారం చేస్తామని, హామీ ఇచ్చారని తెలిపారు. ఇంతలో ఎస్.ఆర్.ఆర్ అనే సంస్థ పేరుతో అపాయింట్మెంట్ లెటర్ ఇచ్చి కొత్తవారిని నియమించి పంపిస్తున్నారని తెలిపారు. ఎంతో శ్రమించి బతుకుతెరువు కోసం ఎండ వాన చలి రాత్రి పగలనక కష్టపడి పని చేసిన ఆదివాసి మహిళ సెక్యూరిటీ గార్డులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టెండర్ మారిన ప్రతిసారి ఆదివాసి మహిళ సెక్యూరిటీ గార్లను మార్చడం సరి కాదన్నారు. పాతవారినే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ విషయంపై ఐటిడిఏ పీవో అభిషేక్ కు ఆదివాసి మహిళా సెక్యూరిటీ గార్డులు వినతిపత్రం అందజేయగా సానుకూలంగా స్పందించి గురుకులం ప్రిన్సిపల్ సెక్రెటరీతో మాట్లాడి సమస్యలు పరిష్కారం చేస్తామని తెలిపారన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి మహిళ సెక్యూరిటీ గార్డులు ఎస్.కస్తూరి, ఎం బేబీ, బి.రాజమ్మ, గెమ్మెలి మంగమ్మ, పి.సావిత్రి, పి.నాగమణి, ఎం సింహాచలం పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు చేపట్టాలి

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: మున్సిపాలిటీలో పారిశుధ్య పనులు చేపట్టాలని సోమవారం జనసేన పార్టీ నాయకులు ఆర్డీవో జయరాం, కమిషనర్ రవిబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనసేన టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్ మాట్లాడుతూ, మున్సిపాలిటీలో గడిచిన రెండేళ్లుగా కాలువలలో పూడిక తీయలేదన్నారు. తొమ్మిది నెలలకు పైగా డ్రైనేజీలు శుభ్రం చేయలేదని తెలిపారు. దోమలతో ప్రజలు విష జ్వరాలు బారిన పడుతున్నారన్నారరు. ఫాగింగ్ చేయకపోవడంతో దోమలు వృద్ధి చెందుతు న్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, టౌన్ నాయకులు మారిశెట్టి రాజా, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు డాక్టర్ నారాయణరావు, సీనియర్ నాయకులు రేగుబళ్ల శివ, మాకవరపాలెం నాయకులు నమ్మి కొండలరావు పాల్గొన్నారు.

ఆర్‌డిఒకు ఫిర్యాదుపత్రం అందజేస్తున్న రామ్మోహన్

విఆర్‌ఒపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:అక్రమణదారులతో కుమ్మక్కై ప్రభుత్వ స్థలాలకు ఎల్‌పిసిలు మంజూరు మంజూరు చేసిన వీఆర్వోను సస్పెండ్ చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ అధ్యక్షులు పులిగా రామ్మోహన్ మురళీ కోరారు. సోమవారం స్పందనలో ఆర్డీవో జయరాంకు వినతిపత్రం అందజేశారు. అనంతరం మురళీ మాట్లాడుతూ, గొలుగొండ మండలం ద్వారకానగరంలో గెడ్డ పోరంబోకు స్థలం ఆక్రమణపై గత సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఆ ఫిర్యాదుపై వివరాలు సేకరించి గొలుగొండ తహశీల్దార్ స్థలం ఆక్రమణక గురైందని నిర్ధారించారన్నారు. ప్రభుత్వ స్థలానికి ఎల్ పిసిలు మంజూరు చేసిన వీఆర్వోపై చర్యలు తీసుకోవాలని కోరారు.

భోజనాలు పెడుతున్న దాతలు

వృద్ధాశ్రమంలో భోజనాలు ఏర్పాటు

ప్రజాశక్తి-చీడికాడ:అప్పలరాజుపురంలో లలితాదేవి వృద్ధాశ్రమంలో వృద్ధులకు స్వీట్లు, భోజనాలను ఏర్పాటు చేశారు. మండలంలోని చనగోగడ గ్రామానికి చెందిన ప్రగడ వెంకట సాయి తన తండ్రి సంస్మరణ దినం సందర్భంగా సోమవారం వృద్ధులకు, వికలాంగులకు భోజనం, స్వీట్లు పంపిణీ చేశారు. రూ.1500 ఆర్థిక సహాయాన్ని వృద్ధాశ్రమ నిర్వాహకురాలు లక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా వృద్ధులు వెంకట సాయి కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే గణేష్

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:మున్సిపాలిటీ 2వ వార్డుకు చెందిన శృంగవరపు రాజేష్‌కు బ్రెయిన్ ఆపరేషన్ నిమిత్తం రూ.1.50లక్షల సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరైంది. ఈ మేరకు సోమవారం నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబానికి చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, పట్టణ వైసిపి అధ్యక్షులు ఏకా శివ, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, వార్డు కౌన్సిలర్ సిరసపల్లి నాని తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో శ్రీ ప్రకాష్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -పాయకరావుపేట:భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ (కాపులుప్పాడ, విశాఖపట్నం)లో ఆదివారం నిర్వహించిన సౌత్ రీజియన్ "భారత్ కో జానో" క్విజ్ పోటీలలో జూనియర్స్ విభాగం లో స్థానిక శ్రీ ప్రకాష్ విద్యార్థులు ప్రతిభ చాటారు. విద్యార్థులు అజితేష్ త్రిపాఠీ (8 వ తరగతి), కామిరెడ్డి గణేష్ పార్థు (7 వ తరగతి) ద్వితీయ స్థానాన్ని కైవశం చేసుకున్నారు. పలు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా ద్వితీయ స్థానం సాధించడం హర్షణీయమని శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె. నరసింహారావు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్.విజయ్ ప్రకాష్, ఉపాధ్యాయులు అభినందించారు.

బహుమతులతో విద్యార్థులు

క్రీడలకు రిజిస్ట్రేషన్

ప్రజాశక్తి -యస్.రాయవరం:గ్రామీణ ప్రాతంలో క్రీడాకారులను ప్రోత్సహించటానికి ఆడుదాం ఆంధ్ర ఆటలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ రామచంద్ర మూర్తి తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, మండలంలో అన్ని సచివాలయాల్లో నమోదు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నమోదు డిశంబర్ 13 వ తేదీ వరకు ఉందన్నారు. ఈ క్రీడలు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉంటాయన్నారు. ఆయనతో పాటు ఈఒఆర్‌డి సత్యనారాయణ ఉన్నారు.

బాల కార్మికుల కేసులను పరిష్కరించాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై కార్మిక శాఖ అధికారులకు ఇచ్చిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని సిఐటియు సీనియర్ నాయకులు వై.రాజు, జగదాంబ జోన్ ప్రధాన కార్యదర్శి కెవిపి.చంద్రమౌళి డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌కు వచ్చిన వారు స్పందనలో ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బాల కార్మికుల నిర్మూలన అంశంపై ఆధారాలతో సహా తాము ఫిర్యాదు చేసినా కార్మిక శాఖ అధికారులు పరిష్కారం చేయకుండా నెలల తరబడి తిప్పిస్తున్నారని తెలిపారు. కార్మిక శాఖలో సంవత్సరాల తరబడి అనేక కేసులు మూలుగుతున్నాయన్నారు. కేసులను పరిష్కారం చేయని ఆ శాఖ అధికారులు స్పందనకు హాజరు కావడం దేనికని ప్రశ్నించారు.

శిలా ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

ప్రజల ముంగిటకు సేవలు

ప్రజాశక్తి- నక్కపల్లి:సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటకు సేవలు అందిస్తున్నామని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. మండలంలోని చందనాడ, అమలాపురం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సచివాలయ నూతన భవనాలను సోమవారం ఎమ్మెల్యే బాబురావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని అన్నారు. గ్రామాల్లో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి తద్వారా ప్రజలకు అనేక సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ ధ్యేయంగా పాలన సాగిస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో అమలాపురం పంచాయతీ సర్పంచ్ శంకర్రావు, పార్టీ అధ్యక్షులు శీరం నరసింహమూర్తి, పార్టీ నాయకులు తళ్ళ భార్గవ్, సురకాసుల గోవింద్, గొర్ల బాబురావు, శేషారత్నం తదితరులు పాల్గొన్నారు.

తీరని అడ్డంకులు

-ఉపమాకలో 5 ఏళ్ల నుండి రిజిస్ట్రేషన్‌కు బ్రేక్
-22(ఎ)లో నమోదు కావడంతో క్రయ, విక్రయాలు నిలుపుదల
-ఇబ్బందులు పడుతున్న స్థిర నివాసులు

ప్రజాశక్తి- నక్కపల్లి:మండలంలో ఉపమాక ఆగ్రహారంలో సర్వే నెంబర్ 112లో 27.01 ఎకరాలు స్థలం రిజిస్ట్రేషన్లు నిలుపుదల చేయడంతో స్థల నివాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 2018 సంవత్సరం నుండి రిజిస్ట్రేషన్లు జరగక పోవడంతో క్రయ, విక్రయాలు జరుపుకునే అవకాశం లేకుండా పోయింది. గ్రామ సర్వే నెం. 112లో 27.01 సెంట్ల స్థలం, 22 ఎ(1) (సి) క్రింద రిలీజియస్ ఆఫ్ ఛారిటబుల్ ఇనిస్టిట్యూషన్ కింద ఎండోమెంట్ భూములుగా నమోదు కాబడినవిగా ఉన్నవని, రిజిస్ట్రేన్లు జరగకుండా నిషేదింపమని ఎపి దేవాదాయ ధర్మదాయశాఖ నక్కపల్లి సబ్ రిజిష్టర్ కార్యాలయానికి లిఖిత పూర్వకంగా తెలియజేయడంతో 2018 జూలై 14వ తేది నుండి క్రయ ,విక్రయాలు జరకుండా రిజిస్ట్రేన్లు నిలుపుదల చేసారు. దీంతో, అప్పటి నుండి ఈ స్థలానికి సంబందించి ఎటువంటి లావాదేవీలు జరకుండా రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. సర్వే నెం.112లో 27.01 గ్రామ కంఠం భూమిలో పూర్వ నుండి సుమారుగా 550 గృహాలు నిర్మించుకుని, 500 కుటుంబాలు, 3 వేల జనాభాతో నివాసం వుంటున్నారు. 1920 నుంచి 2018 వరకు రిజిస్ట్రేషన్లు జరిగేవి. అప్పట్లో గ్రామ ప్రజల వివాహాలు, చదువులు, ఇతర అవసరాల కోసం ఇల్లులు, ఖాళీ నివేదన స్థలాలు క్రయ విక్రయాలు జరుపుకునేవారు. 2018 నుంచి రిజిస్ట్రేషన్లు నిలుపుదల చేయడంతో అమ్మకాలు, కొనుగోలు నిలిచి పోడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. రిజిస్ట్రేన్లు నిలిచిపోవడంతో గృహాలు, ఖాళీ నివేశన స్థలాలు కొనుగోలు చేయడానికి ఎవ్వరూ ముందుకు రాలేదు. పెద్దగా ఆశక్తి కూడా కనబరచడం లేదు. దీంతో, డబ్బులు అవసరమైనా స్థిర నివాసులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. ఈ స్థలాలు, ఇండ్లపై ఋణాలు ఇవ్వ లేదు. సమస్య జఠిలంగా ఉండటంతో గ్రామస్తులు సర్వే నెం. 112 సమస్యను పరిష్కరించాలని కోరుతూ అధికారులకు స్పందనలో ఫిర్యాదుచేయడం జరిగింది. జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, స్థానిక తహశీల్దార్ లకు వినతిపత్రాలను అందజేసినప్పటికీ నేటి వరకు సమస్య పరిష్కారం కాలేదు. సర్వే నెం. 112 లో 27.01 సెంట్ల భూమి ఎస్ఎఫ్ఎ ప్రకారం గ్రామ కంఠం భూములుగా నమోదు కాబడి ఉన్నవని అధికారులు లిఖిత పూర్వంగా తెలియజేసి ఉన్నారు. ఉపమాకలో వేంచేసి యున్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం దేవాదాయ ధర్మాదాయశాఖ ఆదీనంలో ఉండేది. ఉపమాక వెంకన్న ఆలయాన్ని 2015లో తితిదేలో విలీనం చేసారు. ఆలయానికి సంబందించిన స్థిర, చర ఆస్తులను తి తి దే స్వాధీనం చేసుకుంది.సర్వే నెం. 112 సమస్యను దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు,తితిదే అధికారులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా విచారణ చేసి, ఎస్ఎఫ్ఎ ప్రకారం భూమిని సబ్ డివిజన్ చేసి మిగిలి ఉన్న భూమిని గ్రామ ప్రజకు గ్రామ కంఠం ఆస్థిగా పరిగణించి, పూర్వంలా యథావిధిగా రిజిస్ట్రేన్లు జరుపుకునేలా ,క్రయ విక్రయాలు సాగేలా అవకాశం కల్పించాలని గ్రామస్తులు కోరుచున్నారు. అదేవిధంగా నక్కపల్లిలో సర్వే నెం.237/2లో గ్రామ కంఠం 20 ఎకరాల స్థలాన్ని ఎండోమెంట్ భూములు 22 ఎ రికార్డులో 'సమోదుకావడంతో ఆ స్థలానికి సంబందించి రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. ఎండోమెంట్ కు సంబందించిన ఒక ఎకరం స్థలాన్ని సబ్ డివిజన్ చేసి మిగిలిన స్థలంకు రిజిస్ట్రేషన్లు అయ్యేవిధంగా చూడాలని గ్రామస్తులు కోరుచున్నారు.




.No.211/2015/SA, Dated :03-07-2015.

O/o Tahsildar,
Nakkapalli.

From
P.Sundara Rao
Tahsildar
Nakkapalli.

To
The Revenue Divisional Officer
Narsipatnam.

Sir,

Sub:- Lands – Gramakantam Lands – Narsipatnam Division – Nakkapalli Mandal – Certain lands classified as 'Gramakantam' – Sending of village wise list – Reg.

Ref :- Instructions of the District Collector, Visakhapatnam.

* * *

I invite kind attention to the reference cited.

I submit that the District Collector, Visakhapatnam has issued instructions to send the list of lands covered as 'Gramakantam' in Revenue Records.

I submit the certain lands covered as 'Gramakantam' in the prescribed proforma is submitted below for taking further action.

PROFORMA FOR GRAMAKANTAM LANDS PERTAINS TO NAKKAPALLI MANDAL

Name of the Revenue village	Sy.No.	Extent	Classification as per SFA/Diglot	Grampanchayat/ Municipality
Upamaka	31.6	2.63	gramakantham	Grampanchayat
	54-10	0.39	gramakantham	Grampanchayat
	60-1	2.5	gramakantham	Grampanchayat
	60-2	0.44	gramakantham	Grampanchayat
	60-7	0.29	gramakantham	Grampanchayat
	72-5	0.91	gramakantham	Grampanchayat
	103-7	2.16	gramakantham	Grampanchayat
	109-3	0.90	gramakantham	Grampanchayat
	112	27.01	gramakantham	Grampanchayat
	193	5.11	gramakantham	Grampanchayat
	194	0.31	gramakantham	Grampanchayat
	195	2.04	gramakantham	Grampanchayat
	26-17	3.23	gramakantham	Grampanchayat

గ్రామకంఠంగా అధికారుల నివేదిక

సమస్యలపై రజకుల ఆందోళన

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రజకులకు సామాజిక రక్షణ చట్టం చేయాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం.ఈశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద తమ సమస్యలు పరిష్కరించాలంటూ రజకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న దోబీ పోస్టుల్లో రజకులనే నియమించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా అపార్టుమెంట్ వాచ్‌మెన్ కం ఇస్త్రీదారులకు కనీస వేతన చట్టం చేయాలన్నారు. రజక లాండ్రీలకు నెలకు 250 యూనిట్లు ఉచిత కరెంటు ఇవ్వాలని, జిఒ 343 ప్రకారం చెరువులపై హక్కు కల్పించాలని, 50 సంవత్సరాలు పైబడిన వారందరికీ వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ దుకాణ సముదాయాలలో లాండ్రీ షాపులు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో తాడిబాడ నరసింగరావు, కొడదాడ ఈశ్వరరావు, అట్టా అప్పారావు, జాగారపు వెంకయ్యమ్మ, తోటాడ కనకమహాలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.



జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న రజకులు

సాగునీటి కోసం రైతుల మధ్య ఘర్షణ

ప్రజాశక్తి -ఎస్.రాయవరం:

సాగునీటికై రైతులు పోరాటం సాగిస్తున్న పరిస్థితి మండలంలో నెలకొంది. సోమవారం మండలంలోని వెంకటాపురం, కర్రివానిపాలెం రైతులు ధర్మవరం గ్రామం వద్ద వరహానదిలో నీటికై సమావేశం నిర్వహించారు.తమ గ్రామంలోని పంట పొట్ట దశలో ఎండిపోతున్నా తమకు నీరు రానివ్వకుండా చేస్తున్నారంటూ వెంకటాపురం గ్రామస్థులు ఆరోపించారు. ఏటిలో ఇసుక బస్తాలతో ఒడ్డు వేసి తమ గ్రామానికి తీసుకువెళ్ళేందుకు ఏర్పాటు చేయగా, కర్రివానిపాలెం గ్రామరైతులు అభ్యంతరం తెలిపారు. దీనిపై ఇరువర్గాల రైతులు వాదోపవాదాలు జరిగి ఒకదశలో ఉద్రిక్తతకు దారి తీసింది. విషయం తెలుసుకున్న పాయకరావుపేట సబ్ డివిజన్ ఇరిగేషన్ డిఈ జగదీష్ రాయవరం సెక్షన్ ఏఈ చిన్నారావులు వచ్చి పరిస్థితిని సమీక్షించారు. పల్లపు గ్రామాలైన వాకపాడు, పిట్లపాలెం, కర్రివానిపాలెం, ఉప్పరాపల్లి, వెంకటాపురం గ్రామాల పరిధిలో రెండు వేల ఎకరాలకు నీరు అవసరం ఉందన్నారు. ఈ ఐదు గ్రామాల రైతులకు నీటి లభ్యతను బట్టి ఎన్ని రోజులు కేటాయించాలని రైతుల సమక్షంలో నిర్ణయిస్తామని డిఈ జగదీష్ తెలిపారు. తీవ్ర వర్షాభావం కారణంగా ఈ ఏడాది సాగునీటికి ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. రైతులు సమన్వయం పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు అమలకంటి అబద్ధం, ఉప్పరపల్లి సర్పంచ్ శ్రీరాములు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘర్షణ పడుతున్న రైతులు